Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com



Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



## రూ.3.70 కోట్ల విరాళం

**తిరుమల-సూర్య వాస్తవం :** హైదరాబాద్‌కు చెందిన ఆర్ఎస్ బ్రదర్స్ మేనేజింగ్ డైరెక్టర్లు పొట్టి వెంకటేశ్వర్లు, రాజమౌళి, ప్రసాద రావు, మాలతీ లక్ష్మీ కుమారిలు ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.3.70 కోట్లు విరాళంగా అందజేశారు.

# ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సిటీగా..
# అమరావతి రాజధాని

- ❖ 90 రోజుల్లో సీఆర్డీయే కార్యాలయ నిర్మాణం పూర్తి కావాలని అధికారులకు ఆదేశం
- ❖ రాజధానిలో త్వరితగతిన జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలన్న సీఎం చంద్రబాబునాయుడు

**అమరావతి-సూర్య వాస్తవం**

అమరావతి రాజధాని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) సిటీగా ఉండాలని, ఆ దిశగా ప్రణాళికలు రూపకల్పన చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. పురపాలక శాఖా మంత్రి నారాయణ, సీఆర్డీయే అధికారులతో సీఎం చంద్రబాబు సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ స్పురణకు వచ్చేలా అమరావతి లోగోను ఆంగ్లంలో అమరావతి పేరులో మొదటి అక్షరం -ఏ, చివరి అక్షరం -ఐ అక్షరాలు కలిసి వచ్చేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ లోగో రూపొందించాలన్నారు. రాజధానిలో ఎటు చూసినా సాంకేతిక సౌలభ్యత ఉట్టిపడేలా రాజధాని నిర్మాణం ఉండాలన్నారు. అమరావతి దేవతల రాజధాని అని, అలాంటి గొప్ప రాజధాని పట్ల గత ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించి రాజధానిని భ్రష్టు పట్టించారని అన్నారు. ఇప్పుడు మళ్లీ రాజధాని పనులు వేగంగా పునరుద్ధరించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణాలు పూర్తి చేయడానికి పట్టే సమయం, పనులు చేపట్టడానికి టెండర్లు పిలవడం తదితర అంశాలపై ఈ సమావేశంలో ఆయన సమీక్షించారు. జీం7విధానంతో నిర్మాణం తలపెట్టిన సీఆర్డీయే కార్యాలయంను గత టీడీపీ ప్రభుత్వంలో ఏమాత్రం చేపట్టామో అంతకుమించి అంగుళం నిర్మాణం కూడా ముందుకు కదల్లేదని, గత ప్రభుత్వం ఈ నిర్మాణాలను పూర్తీగా వదిలేసిందని అధికారులు సీఎంకు సూచించారు. ఇప్పుడు ఈ



భవన నిర్మాణం పూర్తి చేయనున్నామని అధికారులు తెలిపారు. ఈ భవన నిర్మాణాన్ని 90 రోజుల్లో పూర్తి చేసి కొత్త కార్యాలయాన్ని అందుబాటులోకి తేవాలని సీఎం అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణాలకు కూడా అత్యాధుని టెక్నాలజీలను ఉపయోగించి, నాణ్యతలో ఎక్కడా కూడా రాజీ పడకూడదని సూచించారు.

**హ్యాపీనెస్ట్‌నూ గత ప్రభుత్వం నిలిపేసింది**

టీడీపీ ప్రభుత్వం రాజధానిలో చేపట్టిన హ్యాపీనెస్ట్ ప్రాజెక్టుపైన ముఖ్యమంత్రి సమీక్షించారు. అమరావతి రాజధాని ప్రాంతంలో నివాసముండాలని కోరుకునే వాళ్ల కోసం 14 ఎకరాల్లో హ్యాపీనెస్ట్ ప్రాజెక్టును రూపొందించామని, కానీ 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ ప్రాజెక్టుకు గ్రహణం పట్టిందన్నారు. హ్యాపీనెస్ట్ ప్లాట్లన్నీ అప్పట్లో ఒక్క గంటలో అమ్ముడపోయాయని, అయితే తరువాత - మిగతా 2లో..

## ఇకనైనా మేల్కోండి

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

'జరిగిందేదో జరిగింది. ఇకనైనా మేల్కొనండి. మహిళలపై జరిగే నేరాలను అడ్డుకునే సమయం వచ్చింది. మహిళలు బలహీనులు, అసమర్థులు, మేధస్సు లేనివారు అనే తప్పుడు అభిప్రాయాన్ని తొలగించడానికి ప్రయత్నించండి' అని బుధవారం పీటీఐ వార్తాసంస్థకు రాసిన వ్యాసంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. కోల్‌కతా ఘటన భయానకమైనదని, తనను కలచివేసిందని ఆమె తెలిపారు. సోదరీమణులు, కుమార్తెలు ఇలాంటి అఘాయిత్యాలకు గురికావడాన్ని ఏ నాగరిక సమాజం అనుమతించదని చెప్పారు. 'ఒకవైపు దేశవ్యాప్తంగా నిరసనలు మిన్నుముడుతుంటే మరోవైపు నేరస్థులు స్వేచ్ఛగా సంచరిస్తున్నారు. బాధితుల్లో అనేక మంది చిన్నారులూ ఉన్నారు. నిర్భయ ఘటన జరిగి పుష్కర కాలం గడిచింది. ఈ కాలంలో సమాజం ఎన్నో అత్యాచార ఘటనలను మరచిపోయింది. ఇది - మిగతా 2లో..

## త్వరలో 'భారత్ డోజో యాత్ర'



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

త్వరలో 'భారత్ డోజో యాత్ర' చేపట్టనున్నట్లు కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గురువారం ప్రకటించారు. మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణనిచ్చే పాఠశాల లేదా ప్రాంతాలను డోజోగా వ్యవహరిస్తారు. భారత్ జోడోయాత్రలో భాగంగా వేలాది కిలోమీటర్లు ప్రయాణించామని, తాము బస చేసిన ప్రాంతాల్లో ప్రతి రోజూ జివు-జిత్సు (జపనీస్ మార్షల్ ఆర్ట్) ప్రాక్టీస్ చేసేవారమని అన్నారు. ఫిట్‌గా - మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## గుజరాత్‌లో భారీ వర్షాలతో..
# 28 మంది మృతి

**గాంధీనగర్ -సూర్య వాస్తవం**



గుజరాత్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు, వరదలు ముంచెత్తడంతో ఇప్పటి వరకు 28 మరణించారు. లోతట్టు ప్రాంతాల నుండి 17,800 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని, 5,000 మందికి పైగా ప్రజలకు పునరావాసం కల్పించినట్లు గుజరాత్ ఆరోగ్య మంత్రి రుషికేష్ పటేల్ పేర్కొన్నారు. బుధవారం వరకు వడోదర నుండి 12,000 మందిని రక్షించినట్లు తెలిపారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు సంయుక్తంగా సహాయక చర్యలను చేపడుతున్నాయని అన్నారు. తూర్పు రాజస్థాన్ నుండి గుజరాత్ మీదుగా కదులుతున్న అల్పపీడనంతో రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం (ఐఎండి) హెచ్చరించింది. పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్ (ఎస్‌ఇఒసి) ప్రకారం.. గుజరాత్ ఇప్పటి వరకు దాని సగటు వార్షిక వర్షపాతంలో 105 శాతం పొందింది. అనేక జిల్లాల్లో ముఖ్యంగా ద్వారక, జామ్‌నగర్, పోర్‌బందర్ మరియు రాజ్‌కోట్‌లలో గత 24 గంటల్లో భారీ వర్షాలు కురిసినట్లు తెలిపింది.

## 5 రోజుల పాటు ఆన్‌లైన్
# పాస్‌పోర్టు సేవలు బంద్




- మిగతా 2లో..

## విశాఖను ఏఐ డెస్టినేషన్‌గా
# తీర్చి దిద్దుతాం

- రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్



- మిగతా 2లో..

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## 5 రోజుల పాటు ఆన్‌లైన్
# పాస్‌పోర్టు సేవలు బంద్

(మొదటిపేజీ తరువాయి)

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

దేశంలో ఆన్‌లైన్ పాస్‌పోర్టు సేవలు ఐదు రోజుల పాటు నిలిచిపోనున్నాయి. సాంకేతిక నిర్వహణకు సంబంధించిన పనుల్లో భాగంగా ఆగస్టు 29న రాత్రి 8 గంటల నుంచి సెప్టెంబర్ 2 ఉదయం 6 గంటల వరకు 'పాస్‌పోర్టు సేవా పోర్టల్' సేవలను నిలిపేస్తున్నారు. ఇప్పటికే బుకింగ్‌లో ఉన్న దరఖాస్తుదారుల అపాయింట్‌మెంట్స్‌ను రీషెడ్యూల్ చేయనున్నారు. ఈమేరకు విదేశీ వ్యవహారాల శాఖ ప్రకటన విడుదల చేసింది.

## విశాఖను ఏఐ డెస్టినేషన్‌గా
# తీర్చి దిద్దుతాం

(మొదటిపేజీ తరువాయి)

**విశాఖపట్నం-సూర్య వాస్తవం:** విశాఖను ప్రపంచ స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. గతంలో ఆయనపై సాక్షి దినపత్రికలో ప్రచురించిన "చినబాబు చిరు తిండి ఖర్చు రూ.25 లక్షలు" అన్న కథనంపై చేస్తున్న న్యాయ పోరాటంలో భాగంగా గురువారం ఆయన విశాఖపట్నంలోని 12వ అదనపు మెట్రోపాలిటన్ కోర్టులో హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలో ఆనాడు వైజాగ్ ఎయిర్‌పోర్టులో తాను తీసుకున్న టీ, కాఫీ ఖర్చులకు రూ.25 లక్షల బిల్లు అయిందని, దానిని కట్టేందుకు ప్రభుత్వం తీవ్ర ఇబ్బంది పడుతుందని సాక్షిలో కథనాలు ప్రచురించారని, ఆ తర్వాత ఢిల్లీకి చెందిన వీక్ అనే వారపత్రిక కూడా ఇటువంటి కథనాలు ప్రచురించిందని, ఈ కథనాలపై వెంటనే స్పందించి అన్ని సాక్షాలతో వివరాలు వెల్లడించానని తెలిపారు. అనంతరం వీక్ పత్రిక రిజైన్డర్ ద్వారా తమ కథనాలను వెనక్కి తీసుకుందని, సాక్షి పత్రిక మాత్రం ఆనాటి తప్పుడు కథనాలకు నేటికీ వంత పాడుతూనే ఉందని తెలిపారు. ఈ క్రమంలోనే సాక్షి పత్రికపై రూ.75 కోట్లకు డెఫర్మేషన్ సూట్ వేశానని, అందుకోసం రూ.75 లక్షల కోర్టు ఫీజు కూడా చెల్లించానని చెప్పారు. గతంలో మంత్రిగా ఉన్నప్పుడు, ఇప్పుడు కూడా సొంత ఖర్చులన్నీ తానే స్వయంగా భరిస్తున్నానని, ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని తెలిపారు. ఈ ఒక్క కథనమే కాకుండా సొంత బాబాయిని జగనే లేపేసి "నారాసుర రక్త చరిత్ర" అని కథనాలు ప్రచురించారని ఇటువంటి అసత్య ప్రచారాన్ని అడ్డుకునేందుకే న్యాయపోరాటానికి దిగానని చెప్పారు. ఈ కేసు అక్టోబర్ 18వ తేదీకి వాయిదా పడిందని తెలిపారు. చంద్రబాబు ఒక బ్రాండ్ అని, ప్రమాణ స్వీకారం జరిగిన నాటి నుంచి పలు ప్రపంచ స్థాయి సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వాన్ని సంప్రదిస్తున్నాయని తెలిపారు. త్వరలోనే రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు తెచ్చేందుకు ఐటి శాఖ మంత్రిగా చర్యలు చేపడతానన్నారు.

# ఇకనైనా మేల్కోండి

(మొదటిపేజీ తరువాయి)

చాలా దారుణం. ఆటవిక చర్యలను ఎదుర్కొనేందుకు సమాజం భయపడుతోంది. కానీ ఇప్పుడు చరిత్రను సమూలంగా మార్చే సమయం ఆసన్నమైంది. సమస్య పరిష్కారానికి మనమంతా ప్రయత్నిద్దాం' అని రాష్ట్రపతి సూచించారు.

**ఆటవిక అఘాయిత్యాలపై నిష్పాక్షిక విచారణ: 900కు పైగా సంస్థల డిమాండ్**

దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఆటవిక లైంగికదాడి ఘటనలకు సంబంధించిన కేసులను త్వరితగతిన, నిష్పాక్షికంగా, స్వతంత్రంగా విచారణ జరపాలని కార్మిక సంఘాలు, మహిళా-విద్యార్థి గ్రూపులు, ప్రముఖులతో కూడిన 900కు పైగా సంస్థలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు అవి ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. 'వరుసగా చోటుచేసుకుంటున్న భయానక ఘటనల్లో కోల్‌కతా ఉదంతం తాజాగా జరిగిందన్న విషయాన్ని మరచిపోకూడదు. మహిళలకు రక్షణ కల్పించడానికి చట్టాలు చేశారు. అయితే ఆ చట్టాల అమలును పర్యవేక్షించే యంత్రాంగం కేవలం కాగితాలపై మాత్రమే కన్పిస్తోంది. అది కేంద్రమైనా, రాష్ట్ర ప్రభుత్వమైనా లైంగిక హింసకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయి. వేధింపులకు పాల్పడే వారు తప్పించుకునే అవకాశం ఇస్తున్నాయి' అని ఆ ప్రకటన వేలెత్తి చూపింది. వ్యవస్థలు, ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, పోలీసులు, అధికారులు విఫలమైతే వారిని బాధ్యులను చేసేందుకు సుప్రీంకోర్టు జోక్యం ఉపయోగపడుతుందని ఆ ప్రకటన ఆశాభావం వ్యక్తం చేసింది. 'సమాజంలో మహిళలకు స్వేచ్ఛ ప్రాథమిక గ్యారంటీగా ఉండేలా చేసేందుకు మేము కృషి చేస్తాము. మార్పుకు ఇప్పుడు సమయం వచ్చింది. బాధితులు, వారి బంధువుల పక్షాన నిలవడంలో ప్రభుత్వాలు దారుణంగా విఫలమవుతున్నాయి. చట్టాన్ని కఠినంగా అమలు చేయలేకపోతున్నాయి' అని ఆయా సంస్థలు అభిప్రాయపడ్డాయి.

## ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సిటీగా.
# అమరావతి రాజధాని

(మొదటిపేజీ తరువాయి)



వచ్చిన ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిలిపేయడంతో కొనుగోలుదారులు వెనక్కివెళ్లి పోయారని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. దీనివల్ల సీఆర్డీఏకు భారీ నష్టం వచ్చిందన్నారు. హ్యాపీనెస్ట్ లో గత ప్రభుత్వం చర్యలతో ఏర్పడ్డ నష్టాన్ని పూడ్చేలా విధానాలు రూపొందించాలని అధికారును ఆదేశించారు. ఈ ప్రాజెక్టును మళ్లీ పునరుద్ధరించాలన్నారు. రాజధానికి సంబంధించి ఇంకా 3,558 ఎకరాలు సేకరించాల్సి ఉందని, రాజధాని పరిధిలోని రెండు గ్రామాల రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకొస్తున్నారని సీఎంకు అధికారులు తెలిపారు. అయితే డెవలప్ చేసిన ప్లాట్లను ఆ రైతులకు కేటాయించే విషయంలో చిన్న చిన్న అభ్యంతరాలున్నాయని అధికారులు వివరించగా రైతులతో మాట్లాడి దాన్ని పరిష్కరించి ముందుకెళ్లాలని సీఎం సూచించారు. రాజధానిలో జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులపై సీఎం సమీక్షించారు. జంగిల్ క్లియరెన్స్ కోసం 190 హిటాచి మిషన్లు కంప చెట్లను తొలగిస్తున్నాయని, దాదాపు 60 శాతం జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తయ్యాయని అధికారులు వివరించారు. బిల్డింగ్ నిర్మాణం, క్లియరెన్స్ లో టెక్నాలజీని ఉపయోగించాలని సీఎం సూచించారు. జంగిల్ క్లియరెన్స్ మదింపునకు డ్రోన్లను ఉపయోగించాలని సీఎం అన్నారు. క్లియరెన్స్ పనులు కూడా డ్రోన్స్ ద్వారా పర్యవేక్షించాలన్నారు.

**మెట్రో రైలు ప్రాజెక్టు పనులు వేగవంతం చేయండి**

విశాఖపట్నం, విజయవాడలో చేపట్టబోయే మెట్రో రైలు ప్రాజెక్టు పనులను త్వరితగతిన చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టును రెండు ఫేజుల్లో చేపడతామని ఏపీ మెట్రోరైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణా రెడ్డి సీఎంకి వివరించారు. ఫేజ్-1లో 46 కిలో మీటర్ల మేర రూ.11,400 కోట్ల వ్యయంతో మెట్రో రైలు నిర్మిస్తామని, తరువాత ఫేజ్-2లో 30 కిలోమీటర్ల మేర రూ.5,734 కోట్లతో మెట్రో రైలు నిర్మిస్తామన్నారు. ఫేజ్-1 మెట్రో రైలు పనులు మొదలు పెట్టి నాలుగేళ్లలోపు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. అలాగే విజయవాడలో 38 కిలోమీటర్ల మేర రూ.11వేల కోట్లతో చేపట్టబోయే మెట్రో రైలు నిర్మాణ ప్రాజెక్టు పనులను కూడా వేగవంతం చేయాలని సూచించారు.

## సచివాలయంలో మంకీపాక్స్ ఆర్టీపీసీఆర్ కిట్
# ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- విశాఖ మెడ్ టెక్ జోన్ లో కిట్ తయారీ అభినందనీయం
- మొట్టమొదటి దేశీయ మంక్సీపాక్స్ టెస్ట్ కిట్ విడుదల గర్వకారణం
- మేక్ ఇన్ ఏపీ బ్రాండ్ రాష్ట్రానికి రావడానికి ఈ కిట్ దోహదం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**అమరావతి :** మంకీపాక్స్ వ్యాధి నిర్ధారణ కోసం పూర్తి స్వదేశీయంగా విశాఖ మెడ్ టెక్ జోన్ లో ఆర్టీపీసీఆర్ కిట్ అభివృద్ధి చేయడం అభినందనీయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సచివాలయంలో మొట్టమొదటి ఆర్టీపీసీఆర్ కిట్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. విశాఖ మెడ్ టెక్ జోన్ సీఈఓ జితేంద్ర శర్మ, జోన్ ప్రతినిధులు సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆర్టీపీసీఆర్ కిట్ ను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ కిట్ ను తక్కువ ధరతో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మెడ్ టెక్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి తెలిపారు. మెడ్ టెక్ జోన్ భాగస్వామి ట్రాన్సాసియా డయాగ్నోస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎర్బామ్‌డెక్స్ మంకీపాక్స్ ఆర్టీ-పీసీఆర్ కిట్ పేరిట ఈ కిట్ రూపకల్పన చేసినట్లు సీఈఓ జితేంద్ర శర్మ సీఎంకు వివరించారు. ఈ కిట్ తయారీకి ఐసీఎంఆర్, కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ అర్గనైజేషన్ నుంచి అత్యవసర అంగీకారం లభించిందని తెలిపారు. మంకీపాక్స్ నిర్ధారణకు దేశీయంగా మొదటి ఆర్టీపీసీఆర్ కిట్ ను రూపొందించిన మెడ్ టెక్ జోన్ ప్రతినిధులను సీఎం చంద్రబాబు అభినందించారు. మేక్ ఇన్ ఏపీ బ్రాండ్ రాష్ట్రానికి రావడానికి ఈ కిట్ దోహదపడుతుంది. ప్రభుత్వం నుండి మెడ్ టెక్ జోన్ కు అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. వినియోగదారులకు ఆర్థిక భారం లేకుండా త్వరలో సోలార్ తో నడిచే ఎలక్ట్రానిక్ వీల్ చైర్ ను రూపొందించనున్నట్లు మెడ్ టెక్ జోన్ ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. తక్కువ ఖర్చుతో మన్నిక గల వైద్య పరికరాలను తయారు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

# త్వరలో 'భారత్ డోజో యాత్ర'

(మొదటిపేజీ తరువాయి)



ఉండటానికి సులభమైన మార్గంగా ప్రారంభించిన ఈ మార్షల్ ఆర్ట్ త్వరలో కమ్యూనిటీకి చేరువైందని, తాము బస చేసిన ప్రాంతాల్లోని తోటి యాత్రికులు, యువతను, విద్యార్థులను మార్షల్ ఆర్ట్స్ ఒకచోటకు చేర్చిందని ఎక్స్‌లో పేర్కొన్నారు. శిక్షణనిస్తున్న వీడియోలను కూడా పోస్ట్ చేశారు. ఆ వీడియోలో విద్యార్థులకు రాహుల్ మార్షల్ ఆర్ట్స్ సెషన్లు నిర్వహించారు. మెడిటేషన్, జివు-జిత్సు, అకిడో (జపాన్ మార్షల్ ఆర్ట్స్), అహింసావిధానంతో ఘర్షణను పరిష్కరించే పద్ధతుల సామరస్య సమ్మేళనమైన ఈ జెంటిల్ ఆర్ట్స్‌ను యువతకు పరిచయం చేయాలనే లక్ష్యంతోనే నిర్వహించామని అన్నారు. ఘర్షణ వాతావరణాన్ని సౌమ్యంగా మార్చే విలువల్ని వారిలో పెంపొందించాలని, దయ, సురక్షితమైన సమాజాన్ని నిర్మించేందుకు అవసరమైన సాధనాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని రాహుల్ పేర్కొన్నారు. తాను అకిడోలో బ్లాక్ బెల్ట్, జివు-జిత్సులో బ్లూ బెల్ట్ సాధించానని తెలిపారు. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా తన అనుభవాలను ప్రజలతో పంచుకోవాలనుకున్నానని, దీనిద్వారా కొందరిలోనైనా ఈ మార్షల్ ఆర్ట్స్‌ను నేర్చుకోవాలనే స్ఫూర్తి కలగాలని ఆశిస్తున్నానని రాహుల్ పేర్కొన్నారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు సాగిన భారత్ జోడో యాత్ర 2022 సెప్టెంబర్‌లో ప్రారంభమై.. 2023 జనవరిలో ముగిసింది. అనంతరం ఈ ఏడాది జనవరి 14న మణిపూర్‌లో ప్రారంభమైన భారత్ జోడో న్యాయ్ యాత్ర మార్చి 16న ముంబయిలో ముగిసిన సంగతి తెలిసిందే.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

## సంపాదకీయం

# మమతకు ఎందుకింత అసహనం

బెంగాల్ టైగర్‌గా, ఫైర్‌బ్రాండ్‌గా పాపులారిటీ సంపాదించుకున్న పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన 14 ఏళ్ల పాలనా అనుభవంలో ఇంత వ్యతిరేకత ఎన్నడూ ఎదుర్కోలేదు. కోల్‌కతాలోని ఆర్‌జి కార్ మెడికల్ కాలేజీ, ఆస్పత్రిలో ట్రయినీ వైద్య విద్యార్థిని అత్యంత దారుణంగా హత్యాచారానికి గురికావడం, ఈ కేసును పరిష్కరించడంలో అడుగడుగునా కనిపించిన లోపాలు ఆమె ప్రతిష్ఠను మసకబారినట్టు చేస్తున్నాయి. ఈ సంఘటన విషయంలో ఆస్పత్రి అడ్మినిస్ట్రేషన్ గాని, పోలీసులు గాని కచ్చితంగా అనుసరించాల్సిన నిబంధనలేవీ పాటించలేదు. జూనియర్ వైద్యురాలి శరీరంపై తీవ్రగాయాలు కనిపిస్తున్నా, దారుణం గా హత్యాచారానికి గురైందని ప్రాథమికంగా తెలుస్తున్నా అవేవీ పరిశీలించ కుండా, వాస్తవాలు కప్పిపుచ్చి ఆత్మహత్య వల్లనే చనిపోయిందని మొదట ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించడం, అసహజ మరణంగా నమోదు చేయడం అనుమానాలకు దారి తీశాయి. ఎఫ్‌ఐఆర్‌ను నమోదు చేయడంలో కొన్నిగంటల పాటు ఆలస్యం చేయడం, అలాగే తమ కుమార్తె భౌతిక కాయాన్ని చూడడానికి తల్లిదండ్రులను కొన్ని గంటల పాటు అడ్డుకోవడం వివాదాస్పదమైంది. ఈ కేసును చేపట్టడంలో ఆస్పత్రి వర్గాలు, పోలీస్‌లు సమర్ధంగా నిర్వహించలేకపోయారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగానే ఈ సంఘటనపై మహిళల్లో తీవ్ర ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఒక మహిళా ముఖ్యమంత్రి పాలిస్తున్న రాష్ట్రంలోనే మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్న విమర్శలు వెల్లువెత్తాయి. రీ క్లెయిమ్ ది నైట్ ('రీ క్లెయిమ్ ది నైట్ అంటే అర్ధరాత్రి స్వాతంత్ర్యం మహిళలకు కల్పించాలి') అన్న నినాదంతో ఆందోళన వ్యాపించింది. అయితే బంగ్లాదేశ్‌లో హసీనా ప్రభుత్వాన్ని తొలగించడానికి ఎలా ఆందోళనలు సాగాయో అదే తరహాలో తన ప్రభుత్వాన్ని పడగొట్టడానికి వామపక్షాలు, ఇతర విపక్షాలు (రామ్‌బామ్ వర్గాలు) ఆందోళనలను రెచ్చగొడుతున్నాయని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఆర్‌జి కార్ మెడికల్ కాలేజీ ఆస్పత్రిని ఆగస్టు 15 తెల్లవారు జామున అల్లరి మూకలు ధ్వంసం చేయడానికి బరి తెగించినప్పుడు అక్కడే రక్షణగా ఉన్న పోలీసులు అడ్డుకోలేదు సరికదా కొందరు తమను తాము రక్షించుకోడానికి ఆస్పత్రిలోకి పరుగులు తీయడం అత్యంత వివాదాస్పదమైంది. దాదాపు ఏడు వేల మంది అల్లరి మూకలో తృణమూల్ పార్టీ మద్దతుదారులు ఉండడం దీని వెనుక ముఖ్యమంత్రి ప్రోత్సాహం ఉందన్న అపవాదు వచ్చింది. సాక్షాధారాలను తుడిచిపెట్టడానికే ఈ విధ్వంసం జరిగిందన్న ఆరోపణలు తలెత్తాయి. సుప్రీం ధర్మాసనం కూడా ఇదే అనుమానాన్ని వ్యక్తం చేసింది. పైగా విధ్వంసానికి పాల్పడినవారిలో చాలా మంది రాష్ట్రానికి చెందిన వారు కాదు. కొన్ని వారాల క్రితం చోప్రాలో దంపతులను స్థానిక తృణమూల్ నేత బహిరంగంగా నడిరోడ్డు పైనే చితక బాదుతుంటే బాధితురాలు బాధతో మెలికలు తిరగడం అక్కడి జనం ప్రత్యక్షంగా చూశారు. అలాంటి అల్లరి మూకలే ఎన్నికల సమయంలో హింసాకాండకు పాల్పడ్డారన్నది వాస్తవం. అప్పటి నుంచి ఒక పార్టీ ఆధిపత్యం కలిగిన సమాజంగా రాష్ట్రంపై ముద్రపడింది. అలాంటి దౌర్జన్య మూకలకు రాజకీయ వ్యవస్థ అండగా ఉంటోంది. జూనియర్ డాక్టర్ హత్యాచార నిందితుడు సివిక్ పోలీసు వాలంటీర్. అతనికి ఆస్పత్రిలోకి, ఎమర్జెన్సీ వార్డు లోకి విచ్చలవిడిగా వెళ్లి రాడానికి అడ్డూఆపూ ఉండేది కాదు. ఇలాంటి సివిక్ పోలీస్ వాలంటీర్ల నియామకం కూడా లోపభూయిష్టంగా ఉంటోంది. అభ్యర్థుల అర్హత నిర్ణయించడంలో వ్యక్తిత్వ పరిశీలన గాని, కనీస జవాబుదారీతనం గాని లేకుండా చేశారు. అధికార పార్టీకి విధేయులుగా ఉంటే చాలు. తృణమూల్ కాంగ్రెస్ విధానాల ఫలితమే ఈ సివిక్ పోలీసు వాలంటీర్ వ్యవస్థకు మూలం. దీని ద్వారా కాంట్రాక్టు పద్ధతిన వాలంటీర్లను నియమించడం జరుగుతోంది. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇక ఏమాత్రం తనను తాను రక్షించుకునే విధానం పాటించడం ఎవరికీ సంతృప్తి కలిగించదు. ఆర్‌జి కార్ సంఘటనతో ఏర్పడిన రాజకీయ గందర గోళాన్ని నివారించడానికి, తమ పాలనా యంత్రాంగంలో కొనసాగుతున్న లోపాలను పరిష్కరించే పనిని చేపట్టవలసి ఉంటుంది. ఆర్‌జి కార్ సంఘటన కన్నా ముందు రాష్ట్రంలో మహిళలపై హింసాకాండ సంఘటనలు ఎన్నో జరిగాయి. మహిళలకు రాష్ట్రంలో భద్రత లేకుండా పోయింది. 2012 లో పార్కు స్ట్రీట్‌లో కదులుతున్న వాహనంలో మహిళపై హత్యాచారం జరిగింది. 2013లో కామ్‌దునిలో కాలేజీ విద్యార్థినిపై హత్యాచారం జరిగింది. 2014 లో బీర్భూమ్ వద్ద గిరిజన మహిళపై సామూహిక మానభంగం జరిగింది. ఇటీవలనే 2022లో హంసఖలిలో అత్యాచారానికి గురైన టీనేజర్ ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటనలన్నీ రాష్ట్ర ప్రభుత్వం తోసిపుచ్చింది తప్ప జవాబు దారీ మరో వైపు బెంగాల్‌లో బిజెపి ఆధ్వర్యంలో 12 గంటల బంద్‌లో చెదు రుమదురుగా దౌర్జన్య సంఘటనలు చోటు చేసుకున్నాయి. బంద్‌కు పాక్షిక స్పందన లభించింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు, అధికార తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) బంద్ మద్దతుదారుల మధ్య సంఘర్షణ జరిగింది. ఆ ఘర్షణల్లో అత్యంత ప్రధానమైనది ఉత్తర 24 పరగణాల జిల్లాలోని భట్పారాలో జరిగింది. తమ స్థానిక నాయకుడు ప్రియంగు పాండే కారుపై టిఎంసి గూండాలు అనేక రౌండ్లు కాల్పులు జరిపారని బిజెపి ఆరోపించి, ఆ ఘటనకు సంబంధించినదిగా భావిస్తున్న ఒక వీడియోను సామాజిక మాధ్యమ వేదికల్లో పంచుకున్నది, పాండే గాయపడకుండా తప్పించుకున్నప్పటికీ వాహనం డ్రైవర్‌కు, ఒక పార్టీ కార్యకర్తకు తలపై తూటా గాయాలు తగిలినట్లు, వారిని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించినట్లు బిజెపి నాయకులు తెలియజేశారు. అయితే, ఆంగ్లో ఇం డియా జ్యూట్ మిల్లు వెలుపల కొందరు వ్యక్తులు ఆ ఇద్దరిని కొట్టారని పోలీసులు చెప్పారు.

# తాగుబోతులకు కేరాఫ్ అడ్రస్ ఆళ్లగడ్డ పశువుల ఆసుపత్రి ....

**- సిపిఐ (యంయల్) లిబరేషన్ పార్టీ**
**- జిల్లా నాయకుడు గాలి రవిరాజ్**






నంద్యాల - సూర్య వాస్తవం: ఆళ్లగడ్డ పశువుల ఆసుపత్రికి రోగం వచ్చింది నయం చెయ్యాలని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణంలో నడిబొడ్డులో వున్న పశువుల ఆసుపత్రి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని ఎప్పుడు పడితే అప్పుడు తాగుబోతులకు కేరాఫ్ అడ్రెస్‌గా మారిన అక్కడి అధికారులు చూసి చుడనట్లు వ్యవహరించడం వలన అసాంఘిక కార్య క్రమాలకు చోటు చేసుకుందని వారు ఆరోపించారు. ప్రభుత్వ వాహనాలు చెడిపోయి మూలన పడేసిన పట్టించుకునే నాదుడే కరువయ్యారు. చుట్టూ ప్రక్కల వున్నా ఇండ్లలోని చెత్త చేదారం వెనుకనుండి కార్యాలయ ఆవరణలో పడవేయడంతో చెత్త చేదారం పెరుకపోయి విష సర్పాలకు విష కీటకాలు పెరిగి పోవడంతో అక్కడి వారే చెత్తను తగలబెడుతున్నారు. ఇలా సమస్యలతో రోగం వచ్చిన పశువుల ఆసుపత్రికి టీకా వేసి నయం చేయాలని వారు డిమాండ్ చేశారు.






## ఘనంగా ఎమ్మెల్యే మాధవి రెడ్డి జన్మదిన వేడుకలు

కడప - సూర్య వాస్తవం ప్రతినిధి : కడపలో ఎమ్మెల్యే మాధవి రెడ్డి బర్త్ డే వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. టిడిపి యువ నాయకుడు బుచ్చర్ అబ్దుల్లా ఆధ్వర్యంలో నగరం లోని ఆల్ షిఫా మానసిక వికలాంగుల పునరావాస వసతి గృహంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరంబుచ్చర్ స్ట్రీట్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్ కట్టింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధు లుగా టిడిపి నాయకులు ఆఫ్సర్ ఖాన్, సుబ్బారాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భం గా టిడిపి యువ నాయకుడు బుచ్చర్ అబ్దుల్లా మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవి రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి తక్కువ సమయంలో కడప ప్రజల మన్నోన్నలను పొందిన్నరన్నారు. ఎమ్మెల్యే మాధవి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించే దిశగా పనిచేస్తున్నారన్నారు. గతంలో ఎంతో మంది ఎమ్మెల్యేలుగా పదవులను అనుభ వించారు తప్పు ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కడప నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో గళం విప్పిన ఏకైనా ఎమ్మెల్యే మాధవి రెడ్డి అని కొనియాడారు. కడప అభివృద్ధి చెందాలంటే అది ఒక ఎమ్మెల్యే మాధవి రెడ్డితోనే సాధ్యమన్నారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి మరిన్ని ఉన్నతమైన పదవులు అనుభవించి, మరిన్ని పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యస్టీఆర్ అల్లాబకష్, అమీన్, కరీముల్లా, కలిమ్ పాల్గొన్నారు.



## ఘనంగా తెలుగు భాష దినోత్సవ వేడుకలు

వీరబల్లి -సూర్య వాస్తవం : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీ అజంతుల్లా మాట్లాడుతూ తెలుగు భాషను పరిరక్షించు కోవాలని మన భావితరాలకు తెలుగు ప్రాముఖ్యతను, అవశ్య కతను తెలియజేసి కాపాడలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్‌బి2 ప్రోగ్రాం ఆఫీసరు జి. రఘురామయ్య మాట్లాడుతూ అమ్మ ఒడి నందు నేర్చుకున్న భాష కాబట్టి మాతృభాషా అని, ప్రపంచంలో తెలుగు మాట్లాడే వారి సంఖ్య 5వ స్థానానికి పడిపోయిందని ప్రభుత్వపరంగా కూడా శాఖను ఏర్పాటు చేసి నిధులు కేటా యించాలని ,గ్రామాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేసి కాపాడు కోవాలని తెలిపారు ఎన్ఎస్ఎస్ యూనిట్ - 1 ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగులో కమ్మదనాన్ని, తీయదనాన్ని ,ఆస్వాదించాలని ,దీని మాధుర్యత పరాయి భాషలకు రాదని, ప్రతి ఒక్కరి తెలుగు వారు కుటుంబంలోని పిల్లలతో తెలుగులో మాట్లాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి.ప్రసాద్, భాస్కర్, రమేష్ రాజు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.




## తహశీల్దార్ శ్రావణిని కలిసిన ఎస్ఐ మోహన్ నాయక్

వీరబల్లి - సూర్య వాస్తవం : ఇటీవల వీరబల్లి ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ మోహన్ నాయక్ గురువారం వీరబల్లి మండల తహశీల్దార్ శ్రావణిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చంను అందజేశారు. ఇరువురు కలిసి వీరబల్లి మండలంలో నెలకొన్న పలు విషయాలపై చర్చించారు. మండలం లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక నిఘా ఉంచాలని తహశీల్దార్ శ్రావణి ఎస్ఐ మోహన్ నాయక్ కు సూచించారు.



## గురివిరెడ్డి స్వామి ఆరాధనోత్సవాలలో తులసి రెడ్డి

వేంపల్లె- సూర్యవాస్తవం: వేంపల్లి మండలం తాటి మాకుల పల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ యోగానంద గురివి రెడ్డి స్వామి వారి 13వ ఆరాధన మహోత్సవాన్ని ఆశ్రమ నిర్వహణ కమిటీ ఘనంగా నిర్వహించారు. భగవద్గీతా పారాయణం,చెక్క భజన కార్యక్రమం,అన్న దాన కార్యక్రమం,వృషభ రాజములచే బండ లాగుడు పోటీలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. రాజ్య సభ మాజీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు. అశాంతితో అలమటిస్తున్న నేటి సమాజానికి ఆధ్యాత్మిక యోగి పుంగవులు స్వర్గీయ గురివీ రెడ్డి స్వామి సందేశం ,జీవన విధానం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, బాలం సుబ్బ రాయుడు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఆసుపత్రిలో ఖాళీగా వున్న వైద్యుల పోస్టులను భర్తీ చేయండి

**- సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ**
**- జిల్లా నాయకుడు గాలి రవిరాజ్**

నంద్యాల -సూర్య వాస్తవం: నంద్యాల జిల్లాలో పేరుకే జిల్లా ఆసుపత్రి సమస్యలకు అది నిలయ ఆసుపత్రి అని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ ఆరోపించారు. నంద్యాల జిల్లా ఆసుపత్రి లో ఖాళీగా వున్నా గుండెకు సంబంధించిన డాక్టర్ ఊపిరితిత్తులకు సంబంధించిన డాక్టర్ లేకపోవడంతో వాటికి సంబంధించిన రోగులు ప్రైవేటు ఆసుపత్రికి పోయి ఆస్తులు గుల్ల చేసుకుంటున్నారని వారు ఆరో పించారు. సమస్యలకు నిలయంగా మారిన ఆసుపత్రి బాగోగులు ఎవరికి పట్టవా అని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ అధికారులను నాయకులను సూటిగా ప్రశ్నించారు. ఆసుపత్రి ఆవరణలో పందులు కుక్కలు మరియు చెత్త చేదారం పెరుకపోయినా అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారని వారు ఆరోపించారు. ఆసుపత్రి ఆవరణలో బైకులు వాహనాలు సరైన పద్ధతి లో పెట్టకపోవడం గేట్ ఎదురుగా ఆటోలు ఇష్టం వచ్చినట్టు పెట్టడం వలన అంబులెన్సు లకు ఇబ్బందులు పడుతున్నాయని పలుమార్లు విన్నవించుకున్న చెవిటి వాడి ముందు శంఖం వూదిన చందంగా తయారైందని వారు ఆరోపించారు పేసెంట్ల పట్ల నిర్లక్ష్య వైఖరి మారాలని వారిపట్ల సంయుకంగా వుండాలని వారు సూసించారు డాక్టర్స్ పనివేళ్లలో పేసెంట్ ను చూసే సమయం లో సెల్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా చూస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి లో నెల కొక సారి జరిపే సమావేశాలకు ప్రజా సంఘాలకు కూడా అవకాశం ఇస్తే అక్కడ వున్నా సమస్యలను తెలియజేసి వాటిని సరిచేసుకోవడానికి వీలుపడుతుందని వారు కోరారు సమస్యలకు నిలయంగా మారిన జిల్లా ఆసుపత్రి లో సమస్యలు పరిష్కరించాలని లేని తరుణం లో ఆసుపత్రి ఆవరణంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.



# పోలీస్ వెల్ఫేర్ ఐఓసీ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవం

## - పాల్గొన్న కర్నూలు రేంజ్ డీఐజీ



రైల్వే కోడూరు - సూర్యవాస్తవం

రైల్వేకోడూరు నియోజకవర్గం పుల్లంపేట పట్టణంలో స్థానిక పోలీసు స్టేషన్ ప్రక్కన కర్నూల్ రేంజ్ డీఐజీ శ్రీ కోయ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు వెల్ఫేర్ ఐఓసీ ఫిల్లింగ్ స్టేషన్ ను కర్నూలు రేంజ్ డీఐజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడాలని ఎవరైనా దుర్వినియోగ పరిస్తే కఠినంగా చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, కడప ఎస్పీ, డి ఎస్పిలు సీఐలు, నియోజకవర్గంలో ఐదు మండలాలకు చెందిన పోలీసు అధికారులు, జనసేన పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరి శ్రీనివాసరాజు, తెలుగు దేశం పార్టీ నాయకులు, జనసేన నేతలు, వారితో పాటు మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, పివిఆర్ కుమార్, పత్తి నారాయణ, చింతల శివ తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పైడి సుధీర్ బెంగుళూరులో అదృశ్యం

**రాజంపేట- సూర్యవాస్తవం:** అన్నమయ్య జిల్లా రాజంపేటలోని విద్యుత్ నగర్ వాసి సాఫ్ట్ వేర్ ఉద్యోగి పైడి సుధీర్ బెంగుళూర్ లో అదృశ్యమయ్యాడు. వాట్సాప్ న్యూడ్ వీడియో వల్ల సుధీర్ ట్రాప్ కు గురయ్యాడు. వీడియోను చూపించి బ్లాక్ మెయిలర్లు డబ్బు డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని అవమానంగా భావించిన సుధీర్ 2022 సంవత్సరం 26వ తేదీ జూలై నుంచి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఆచూకీ లేకుండా పోయాడు. రెండు సంవత్సరాలు అవుతున్నా సుధీర్ జాడలేదు. సుధీర్ ఆచూకీ కోసం బెంగళూరు మార్థానహల్లి పోలీస్ స్టేషన్లో పోలీసులు మిస్సింగ్ కేస్ నమోదు చేశారు. బెంగులూరు కేంబ్రిజ్ యూనివర్శిటీలో పైడి సుధీర్ బీటెక్ పూర్తి చేసి క్యాంపస్ సెలక్షన్‌లో అక్కడే టి.సి.యస్‌లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం పొం దాడు. ఒక్కగానొక్కొక్క కొడుకు కోసం తల్లిదండ్రులు పైడి సుబ్రమణ్యం, పైడి లక్ష్మమ్మ కన్నీటి పర్యంతమవుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అన్నదమ్ములు మృతి

## - పలువురికి గాయాలు - శోకసంద్రంలో కుటుంబ సభ్యులు





**పామిడి- సూర్య వాస్తవం:** పామిడి పట్టణంలో ఎన్. హెచ్. 44 సమీపాన చైతన్య కాలనీ దగ్గర గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన అన్న దమ్ములు ఇద్దరు మృతి చెందారు వీరితోపాటు పలువురుకు గాయాలయ్యాయి. వివరాలకు వెళితే మధ్యప్రదేశ్‌కు చెందిన తుఫాన్ వాహనం అనంత పురం వెళుతుండగా హైవే లో కుక్క అడ్డం వచ్చి నందుకు కుక్కలు తప్పించ బోయి ముందరా బైకులో వెళుతున్న అన్నదమ్ములు ఇద్దరినీ యాక్సిడెంట్ చేయడంతో ఇద్దరు మృతి చెందారు. అన్నదమ్ములు ఇద్దరు చైతన్య కాలనీలో వివాహానికి ఫోటోలు తీయడానికి వెళ్లి రోడ్డు ప్రమా దంలో మృతి చెందారు. ఇద్దరు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగారు అనంతరం సీఐ రాజశేఖర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నారు....

# వైసీపీని వీడేది లేదు

## - జగన్‌తోనే రాజకీయ ప్రయాణం - ఎంపీ మేడా రఘునాథ రెడ్డి



**కడప బ్యూరో -సూర్యవాస్తవం :** ప్రస్తుతం వైసీపీ నేతల రాజీనామాలు రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారుతున్నాయి. ఈ తరుణంలో ఎంపీ మేడా రఘునాథ రెడ్డి కూడా పదవికి, వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు కథనాలు వచ్చాయి. దీనికి ఆయన స్పందిస్తూ.. తాను వైసీపీని వీడేది లేదని స్పష్టం చేశారు. నేను పార్టీ మారుతున్నట్లు కొన్ని మీడియా సంస్థలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయి. రాజకీయాలు ఉన్నంత వరకు వైఎస్ జగన్ తోనే తన ప్రయాణం' అని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.

# భూమిరెడ్డి రవి కళ్యాణ్‌కు జాతీయ అవార్డు

## - విజయవాడలో గిడుగు జాతీయ సాహిత్య కళా రంగ పురస్కార్ అవార్డుతో సన్మానించిన కవులు, అధికారులు
## - తెలుగువాడిగా గర్వించు తెలుగులోనే సంభాషించు - ర్యాలీలో పాల్గొన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి, పివి సింధు





మైదుకూరు - సూర్య వాస్తవం

తెలుగు భాష దినోత్సవ శుభాకాంక్షలతో గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు ఉపాధ్యా యుడు భూమిరెడ్డి రవి కళ్యాణ్‌కు సేవారంగం, కళా రంగం, జర్నలిస్టు రంగంలో వరించిన గిడుగు జాతీయ సాహిత్య కళ రంగా పురస్కార అవార్డు తెలుగు భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు గిడుగు ఫౌండేషన్ 10వ వార్షికోత్సవ సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం గిడుగు జయంతి వేడుకలలో భాగంగా సాహిత్య కళ గిడుగు జాతీయ సాహిత్య సేవ రంగా పురస్కార అవార్డు ఆగస్టు 29వ తేదీ ఠాగూర్ స్మారక గ్రంథాలయం బందర్ రోడ్డు విజయవాడలో జరిగిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా మైదుకూరు మండలం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గొల్లపల్లి గ్రామంలో ఉండే భూమిరెడ్డి మనోహర్, భూమిరెడ్డి మార్తమ్మ దంపతుల కుమారుడు తెలుగు లెక్చరర్ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ గారికి కళా రంగంలోనూ మరియు సేవా రంగంలోనూ జర్నలిస్టు రంగంలోనూ గిడుగు జాతీయ సాహిత్య సేవ రంగా పురస్కార అవార్డుకు ఎన్నికయి అవార్డు ప్రశంస పత్రం తీసుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం నుండి వచ్చిన తెలుగు కవుల రంగస్థలంపై తెలుగు భాష పై పాటను ఆలపించి తాను రాసిన తెలుగు నేల కవితను వచ్చినా అనేకమంది కవుల మధ్య కవిత్వాన్ని వినిపించడం జరిగింది. తను గతంలో రాసిన ఎడారి బతుకు కథపై మాట్లాడడం జరిగింది. ఠాగూర్ స్మారక గ్రంథాలయ వేదికపై వచ్చినటువంటి కవులుముఖ్య అతిథుల మధ్య ముఖ్యఅతిథిగా చైర్మన్ ఎన్టీఆర్ లిటరేచర్ అండ్ వెబ్సైట్ కమిటీ టిడిపి పోలీస్ బ్యూరో సభ్యులు రాజకీయ కార్యదర్శి టి డి జనార్ధన్, సభాధ్యక్షులు కళారత్న డాక్టర్ అధ్యక్షులు నవ్యాంధ్ర రచయితల బిక్కి కృష్ణ, వ్యవస్థాపకులు తెలుగు వన్ నిర్మాత రాజధాని ఫైల్స్ కంఠం నేని రవిశంకర్, సంపాదకులు ఆంధ్రప్రభ వైయస్సార్ శర్మ, ప్రముఖ సంఘ సేవకులు అనంతలక్ష్మి విద్యాసంస్థల అధినేత ఎం అనంతరాయుడు, ప్రముఖ సంఘ సేవకులు కే శ్రీనివాస్ గౌడ్, ఐఆర్ఎస్ అధ్యక్షులు విమల సాహితీ సమితి డాక్టర్ జల్ది విద్యాధర్, అధ్యక్షులు గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ గిడుగు రామ్మూర్తి ముని మనవరాలు కాంత్ కృష్ణ, అధ్యక్షులు శంకరం వేదిక ఎలవర్తి ధనలక్ష్మి వారి ఆధ్వర్యంలో భూమిరెడ్డి రవి కళ్యాణ్‌కు దృశ్యాలువతో సత్కరించి పురస్కార్ అవార్డు నందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగు భాషా పరిరక్షణ పై కవి సమ్మేళనంలో భాగంగా మాతృభాష దినోత్సవం గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా ఠాగూర్ స్మారక గ్రంథాలయం కవి సమ్మేళన వేదికపై భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూదేశ భాషలందు తెలుగు లెస్స"అని శ్రీ కృష్ణదేవరాయలు అంతటివారే చెప్పిన తెలుగు భాష గొప్పతనం గురించి చాలామందికి తెలియదు. దేశంలో అధికారిక గుర్తింపు కలిగిన 22 భాషల్లో ఒకటిగా వెలు గొందుతున్న తెలుగు భాషకు మూలం ద్రవిడ భాష. 1966లో తెలుగును రాష్ట్ర అధికారికభాషగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటిం చింది. తెలుగు రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంత మైన యానాంలోనూ తెలుగునుఅధికారిక భాషగా గుర్తించారు. హిందీ, బెంగాలీ భాషల తర్వాతదేశంలో అత్యధికులు మాట్లాడుకునే భాష తెలుగే.ప్రతి ఏటా ఆగస్టు 29న మనం తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటాము. తెలుగు భాష ఉద్యమ పితామహుడు గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చి నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్ని వీలును తెలియ జెప్పిన మహనీయుడు గిడుగు తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతి. ఆయన వాడుకభాష గురించి మహెూద్యమం చేపట్టారు. దాని ఫలితంగానే మనం ప్రస్తుతం పాఠశాలల్లో, సమాచార ప్రసారసాధనాల్లో, సాహిత్యంలో మాట్లాడేభాషను ఉపయోగించు కోగలుగు తున్నాం. తెలుగు భాషకు ఆయన చేసినసేవలను గౌరవించటానికి.ఆయన జయంతి నాడు తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపు కుంటున్నాం. ఆయన పేరు మీదుగా మాతృభాష దినోత్సవ సందర్భంగా గిడుగు జాతీయ కళా సాహిత్య పురస్కార అవార్డు విజయ వాడలో ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో కవుల మధ్య తీసుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని ఒక తెలుగు ఉపాధ్యాయినిగా కవిగా, కథ రచయితగా గుర్తింపు తెచ్చిపెట్టాయని ఆనందాన్ని వ్యక్తపరచడం జరిగింది. విజయవాడలో జరిగిన స్పోర్ట్స్ డే కార్యక్రమంలోమంత్రి రాంప్రసాద్ రెడ్డి, పివి సింధు మీటింగ్, ర్యాలీలో పాల్గొన్నారు.

# గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి వేడుకలు



రైల్వే కోడూరు -సూర్య వాస్తవం

రైల్వే కోడూరు పట్టణంలో చిట్వేల్ ప్రధాన రహదారి వద్ద ఉన్న స్థానిక జడ్పీ హెచ్ గర్ల్స్ హైస్కూల్లో తెలుగు బాషా దినోత్సవం సందర్భంగా ఆగస్టు 29న గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి వేడుకలను పురస్కరించుకుని హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రామయ్య చిత్ర పటానికి గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు అన్నారని అన్నారు. అలాగే చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా.. గతమెంతో కీర్తి గలవోడా అని వేముల పల్లి గీతం ఆలపించినా తెలుగు వారి రోమాలు నిక్కబొడు చుకొంటాయని ఆయన అన్నారు. దేశంలో ఉన్న 22 అధికార బాషల్లో గుర్తింపు కలిగిన బాషల్లో ఒకటిగా తెలుగు బాషా చెప్పవచ్చు అని అన్నారు. తెలుగు భాషకు మూలం ద్రావిడ భాష అని, ఆంధ్ర రాష్ట్రంలో అధికారిక భాష 1966లో ప్రభుత్వం ప్రకటించింది. తెలుగు రాష్ట్రా లతో పాటు, కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం లోను తెలుగును అధికార భాషగా పరిగణించారు. అలాగే 2008లో కర్నాటక లో కన్నడం తోపాటు తెలుగు భాషను అధికారిక భాషగా గుర్తించార ని ఆయన అన్నారు. అదే విధంగా గిడుగు రామమూర్తి శ్రీ కాకుళం జిల్లాకు చెందిన పర్వతాల పేట గ్రామంలో 1863 ఆగస్టు 29న జన్మించారు. అందువల్ల అందరూ ప్రతి యేటా ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవం, జయంతి వేడుకలను కూడా జరుపుకుంటున్నాం అని అన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, ఇంగ్లీష్ స్పీచ్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను హెడ్మాస్టర్, ప్రిన్సిపాల్ రామయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, అనిత, సుధా, పార్వతమ్మ, దాశరధ రాజు, రవి కృష్ణ యాదవ్, గర్ల్స్ హై స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుపై ఉన్న గుంతలు పూడ్చాలి

## - సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** పట్టణంలోని గవిని సర్కిల్ అమ్మవారి శాల వద్ద రోడ్డుపై ఉన్న గుంతలు పూడ్చాలని గురువారం సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వ హించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వము ప్రజల నుండి మరియు వెహికల్స్ నుంచి పన్నులు పెద్ద ఎత్తున వసూలు చేస్తుందని, అయితే ప్రజలకు అందించాల్సిన సౌకర్యాలను పట్టించుకోవడం లేదన్నారు. బంగారు అంగళ్ళు, గవర్నమెంట్ హాస్పిటల్ మధ్యలో అమ్మవారి శాల వద్ద రోడ్డుపై గుంతలు పడి ప్రజలు ప్రతిరోజు చాలామంది బండ్లపై కింద పడుతున్నారన్నారు. హాస్పిటల్ పోయే గర్భిణీలు బాలింతలు రోగులు చాలామంది కిందపడి ఇబ్బందులకు గురయ్యారని వివరించారు. ప్రతిరోజు ఈ రోడ్డుపై వేలమంది తిరుగు తున్నారని, అటువంటి రోడ్డును పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని అన్నారు. వెంటనే సంబంధించిన అధికారులు రోడ్డు గుంతలు పూడ్చకపోతే అధికారుల కార్యాలయం వద్ద ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ధర్నాలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు పకీరయ్య బాల సుబ్బయ్య మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం వెంకటసుబ్బమ్మ రాములమ్మ సిపిఎం నాయకులు చెన్నారెడ్డి బాబు నరసింహ డివైఎఫ్ఐ నాయకులు విశ్వనాథ్ స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజాసేవ చంద్రబాబుకే సాధ్యం

## - టిడిపి యువ నాయకులు పంతగాని నరసింహ ప్రసాద్

**రైల్వే కోడూరు-సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాసేవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమని రైల్వే కోడూరు టిడిపి యువ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో చిన్న తరహా పరిశ్రమల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్‌లతో ప్రజా వినతుల కార్యక్రమాన్ని నిర్వహించి, అర్జీ దారుల నుండి వినతిపత్రాలును అందుకున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర కార్యాలయంలో ప్రజలు ఇచ్చిన వినతులను స్వీకరించి వారి అవసరతలను తీర్చడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అందరికీ మేలు జరిగే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు రాష్ట్ర నలుమూలల నుండి సమస్యలతో వచ్చిన వారికి కేంద్ర కార్యాలయంలో తక్షణమే సమస్యలకు పరిష్కారం దొరికే విధంగా ఈ కార్యక్రమాన్ని అధిష్టానం ఏర్పాటు చేసిందని అన్నారు. ముఖ్యంగా అనుభవశాలీ నాలుగు దపాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాలలో ముందంజలో ఉంచడంలో ఆయనకు ఎవరూ సాటిరారని నిజాయితీ, విశ్వక్ష పాలన ఆయనకే సాధ్యమని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పంతగాని నరసింహ ప్రసాద్ వివరించారు.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# తెలుగు భాషను పరిరక్షించుకుందాం

**- రాష్ట్ర మంత్రి సవిత పిలుపు**



**అనంతపురం -సూర్యవాస్తవం :** మాతృ భాషతోనే మానవ జాతి మనుగడ సాధ్యమవుతుందని, తెలుగు భాషను తెలుగు ప్రజలంతా ఐక్యంగా పరిరక్షించుకుందామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తో కలిసి గురువారం తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాల వేసి తెలుగు భాషాదినోత్సవం జరుపుకు న్నారు. తెలుగు భాషోద్యమ నాయకుడు గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, తెలుగు భాషోదినోత్సవం సందర్భంగా తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన గిడుగు వెంకట రామ్మూర్తి సేవలను గౌరవిస్తూ... ఆయన జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపు కుంటున్నామన్నారు. వీరేశలింగం పంతులు , గురజాడ అప్పారావు కూడా తెలుగు భాష అభివృద్ధికి విశేష కృషి చేశారు. దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయులు అంటే... ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్‌గా తెలుగు భాషను ఐరోపా దేశస్తులు కొనియాడు తుంటార న్నారు. ఎంతో విశిష్టత కలిగిన తెలుగు భాషను పరిరక్షిం చుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. భావ వ్యక్తీకరణ మాతృ భాషతోనే సాధ్యమని, కష్టాన్ని... దు:ఖాన్ని.. ఆనందాన్ని... అమ్మ భాషలోనే పంచుకుంటేనే తీవ్రత తెలుస్తుందన్నారు. తెలుగు భాష కనుమరుగైపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి తెలుగువాడిపైనా ఉందని, చెయ్యేతి జై కొట్టు తెలుగోడా... గతమెంతో ఘనకీర్తి గలవోడా...అని నినదించిన వేముల పల్లి శ్రీకృష్ణ బాటలో నడుద్దామని మంత్రి పిలుపునిచ్చారు.

# కేశఖండన కార్యక్రమంలో యువ నాయకులు



**పామిడి - సూర్యవాస్తవం:** గుంతకల్లు 7వ వార్డు మాజీ కౌన్సిలర్ శివన్న ఆహ్వానం మేరకు గురువారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కురుబ సురేష్ కుమారుడు, కుమార్తె కేశఖండన కార్యక్రమానికి కర్నూలు జిల్లాలోని గూళ్యం గ్రామంలో వేలసిన గాదిలింగేశ్వర స్వామి దేవాలయంలో ముఖ్య అతిథులుగా యువ నాయకులు పవన్ గౌడ్. అనిల్ గౌడ్. ధర్మ తేజ గౌడ్.హాజరై స్వామి వారిని దర్శించుకొని చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కేశప్ప, చంద్రశేఖర్, ముక్కన్న. రామాంజనేయులు, అతిక్, మన్నుఖాన్, గౌతమ్ గుప్తా, చంద్ భాషా, నరేష్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.

# రైతు సేవా కేంద్రంలో ఉచితంగా పశువులకు టీకాలు



**హిందూపురం రూరల్ - సూర్య వాస్తవం:** బేవినాహళ్లి గ్రామ పంచాయతీలో పశు సంవర్తక శాఖ రైతు సేవా కేంద్రం తరపున పాడిపశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు, ఆడ దూడలకు బ్రూ సెల్లా వ్యాధి టీకాలు వేయు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ ఈ.రాధమ్మ ఆనంద మాజీ సర్పంచ్ మాలతి ఆనంద్, పంచాయతీ కార్యదర్శి గౌరమ్మ, ఎంపీటీసీ అశ్విని నాగరాజు వార్డు సభ్యులు నాయ కులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. పశు సహాయ సంచాలకులు డాక్టర్ సోమనాథ, పశు వైద్యాధికారి డాక్టర్ దీపిక పర్యవేక్షణలో, రైతులు తమ పశువులను, దూడలను పెద్దఎత్తున తీసుకొని వచ్చి టీకాలు వేయించు కొని, పశు సంవర్తక శాఖ రైతు సేవా కేంద్రం ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను కొనియాడుతూ, సహాయ కుడు షైక్ అబ్దుల్ రహీమ్‌ను అభినందించారు. సర్పంచ్, కార్యదర్శి మాట్లాడుతూ నోరులేని మూగజీవాల సేవయే నిజమైన మాధవ సేవయని, ఒక మాటలో చెప్పాలంటే గోమాత రక్షకులు పశు సంవర్తక సహాయ కులని, వారి సేవలు మరుపురానివని ఈ సేవలే వారికి శ్రీ రామరక్ష అని అందరికి అబ్బుంపరిచారు. కార్యక్రమంలో దాదాపు 490 పశువులకు మరియు 30 దూడలకు టీకాలు వేసి కార్యక్రమం విజయవంతం చేశారు.

# అనంతను కలిసిన స్టాండింగ్ కమిటీ సభ్యులు

**- తమను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్లు**

**- నగరంలో అభివృద్ధి పనులు జరిగేలా చొరవ చూపాలన్న అనంత**



**అనంతపురం -సూర్య వాస్తవం:** అనంతపురం నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఇక లాంఛనం కానుంది. మొత్తం ఐదు స్థానాలకు గాను వైసీపీ తరపున మాత్రమే ఐదు మంది కార్పొరేటర్లు బుధవారం నామినేషన్ వేసిన విషయం తెలిసిందే. గురువారం నామినేషన్ల పరిశీలన జరుగగా అన్నీ సవ్యంగా ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో ఇక ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ఈ నేపథ్యంలో స్టాండింగ్ కమిటీ సభ్యులుగా నామినేషన్ వేసిన నరసింహులు, రహంతుల్లా, అనీల్ కుమార్ రెడ్డి, సుజాత, నాగవినూతలు గురువారం సాయంత్రం వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డిని ఆయన స్వగృహంలో కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. తమను స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని సూచించారు. నగరంలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చొరవ చూపాలని తెలిపారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో తెలుగుభాష, జాతీయ క్రీడా వేడుకలు





**పామిడి- సూర్యవాస్తవం:** స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో తెలుగు వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు గారికి, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ చిత్రపటాలకు పాఠశాల సీఈవో, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, రమణారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల సీఈఓ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ గ్రాంథిక భాషగా వున్న తెలుగును సరళం చేసి, వ్యవహారిక తెలుగు భాషలో గల అందాన్ని, ఆనందాన్ని, రమ్యతను తెలుగు జాతికి తెలియపరచిన “అక్షర చిచ్చర పిడుగు గిడుగు పంతులు” ని స్మరిస్తూ ప్రతి సంవత్సరం ఆగస్టు 29 తెలుగు భాష దినోత్స వంగా జరుపుకుంటామని విద్యార్థులకు తెలియజేశారు. డైరెక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ మన మాతృభాష తెలుగు. తెలుగు భాష మాధుర్యం,గొప్పదనం గురించి అనునిత్యం స్ఫురణ కలిగి, ప్రపంచ భాషా స్రవంతి లో మన తెలుగు భాష జీవనదిలా గల గలలతో కళ కళలతో అన్ని భాషల్లో అగ్రగామిగా నిలిచేలా చేయాల్సిన బాధ్యత మనందరిదని విద్యార్థులకు తెలియ జేశారు. అలాగే ప్రతి విద్యార్థి కూడా ధ్యాన్చంద్ ని స్ఫూర్తిగా తీసుకొని చదువుతోపాటు క్రీడల్లోగాని రాణించాలని, ప్రతిరోజు క్రమం తప్పకుండ ధ్యానం, వ్యాయామం చేయాలనీ విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు నాటకాలు కవితలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగు భాషను కాపాడండి

**- ముఖ్యమంత్రికి సత్యసాయి జిల్లా రచయితల సంఘం విజ్ఞప్తి**



**హిందూపురంటౌన్ - సూర్య వాస్తవం:** హిందూపురం జామియా ఈద్గా సర్కిల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం దగ్గర అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులు కవి గంగాధర్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా జరుపు కొన్నారు. ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగు భాషాభి వృద్ధి కోభాషార్ణయాలు తీసుకోవాల్సిన సమయం ఆసన్న మయిందని విజ్ఞప్తి చేస్తూ తెలుగు భాషను మాట్లా డుదాం, తెలుగు భాషను కాపాడుదాం, తెలుగు భాష అభివృద్ధికి సహకరిద్దాం, తెలుగు భాషను కాపాడటా నికి ఉద్యమిద్దాం, అన్ని ప్రభుత్వ కార్యాల యాల్లో తెలుగు భాషలో అధికారిక వ్యవహారాలు జరిగేలా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేద్దాం. అన్ని ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల్లో తెలుగు భాషను మాట్లాడేలా ఖచ్చితంగా అమలు చేయిద్దాం. ప్రతి జాతీయ ఉత్సవాల్లో తెలుగు భాష కు గుర్తిస్తూ తెలుగును ప్రోత్సాహించేలా కవులు రచయితలకు పురస్కారాలు ప్రోత్సాహకాలు ప్రభుత్వం కల్పించేలా ఉద్యమిద్దాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలుగు భాష అభివృద్ధికి బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు కేటాయించాలని నినదిద్దాం. తెలుగు రాష్ట్రాల్లో అన్ని ప్రభుత్వ ప్రయివేట్ వ్యాపార సంస్థలు హోటళ్ళు అంగళ్ళు తెలుగు భాషలో పేర్లను ప్రకట నలను రాయాలని విజ్ఞప్తి చేద్దాం తెలుగు భాష వర్ధిల్లాలి అని ప్లే కార్డు లతో నినాదాలు చేస్తూ బహిరంగంగా సత్య సాయి జిల్లా రచయితల సంఘం ప్రజా సంఘాలు కవులు తెలుగు భాషా అభిమానులు నినదించారు. ఈ కార్యక్రమంలో చైతన్య సంస్థ అధ్యక్షులు గంగిరెడ్డి అజమతుల్లా ఖాన్.జయరాం టిప్పు సుల్తాన్ మానవతా రక్తదానసంఘం షేక్ షబ్బీర్ వక్కల్ అర్షద్ మైనార్టీ నాయకులు, బేరింగ్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# నార్పల ఎస్ఎంసి ఛైర్మన్లుగా ప్రకాష్ నాయుడు, ఆలమూరు ప్రసాద్



**నార్పల- సూర్యవాస్తవం:** మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ఎస్ఎంసి ఎన్నికలు ప్రశాంతంగా ఏకగ్రీవంగా నిర్వహించారు. గతంలో రెండుసార్లు వాయిదా పడడంతో మూడోసారి ఎన్నికలు ఎలా జరుగుతాయని మండల కేంద్రంలో తీవ్ర ఉత్కంఠత నెలకొంది. అధికారుల చొరవతో రెండు పాఠశాలలకు ఏకగ్రీవంగా చైర్మన్ ,వైస్ చైర్మన్ ల ఎన్నిక ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. బాలికలఉన్నత పాఠ శాల ఛైర్మన్‌గా ప్రకాష్ నాయుడు, బాలుర ఉన్నత పాఠశాల చైర్మన్‌గా ఆలమూరి ప్రసాద్ వైస్ చైర్మన్ లుగా అనసూయమ్మ, కడపల సునీత లతోపాటు పలువురుని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఎన్నికైన నూతన చైర్మన్ వైస్ చైర్మన్లను విద్యాధికారులు కృష్ణయ్య నారపరెడ్డి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగేష్, రవికుమార్ టిడిపి నాయకులు ఆలం వెంకట నరసా నాయుడు, ఆకుల ఆంజనేయులు,ఆకుల ప్రసాద్, ఆకుల విజయకుమార్ (బాబు), నాగార్జున నాయుడు ఆకుల అనిల్, ఆకుల రవితేజ, సుల్తాన్ పేట మహేష్ నాయుడు, తెలుగు యువత నాయకుడు చంద్రబాబు, మాజీ జెడ్పిటిసి జాఫర్ వలి, మాజీ ఎంపీటీసీ రాజన్న, ప్రసాద్ నాయుడు, శివ, పిఎల్ లక్ష్మీనారాయణ, నాగభూషణం ఇస్మాయిల్,ప్రదీప్ తేజ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు. ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్‌లు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహ కరించిన నాయకులకు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలు పుతూ ఉన్నత పాఠశాలల అభివృద్ధికి శక్తివంచన లేకుం డా కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ కౌలుట్లయ్య ఎస్ఐ సాగర్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫలించిన ఎమ్మెల్యే మంత్రాంగం: నార్పలలోని రెండు ఉన్నత పాఠశాలలలో ఈనెల 08న,17న ఎస్ఎంసి ఎన్నికలు కోరం లేకుండా వాయిదా పడడం వల్ల ఎమ్మెల్యే బండారు శ్రావణి నార్పల లోని ఇరువర్గాలు నాయకుల మధ్య సయోధ్య కుదర్చడంతో గురువారం నిర్వహించిన ఎస్ ఎం సి ఎన్నిక నల్లేరు మీద నడకలా సాగింది.



## మాల మహానాడు నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రొద్దుటూరు- సూర్య వాస్తవం: మాల మహానాడు (రామాజి ఇమ్మానుయేల్ వర్గం) రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ళపాక వినోద్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ అధ్యక్షునిగా డేగల జకరయ్య, మహిళా అధ్యక్షురాలుగా ఉమా, రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఉల్లి కిరణ్ కుమార్, రాయలసీమ అధ్యక్షులుగా మేకల ఓబులేసు, రాయలసీమ సోషల్ మీడియా అధ్యక్షులుగా సి కె కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల మహానాడు (రామాజి ఇమ్మానుయేల్ వర్గం) దళితుల హక్కుల కోసం పోరాడుతుందని, దళితుల సమస్యల పరిష్కారానికి ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు (రామాజి ఇమ్మానుయేల్ వర్గం) రాష్ట్ర కార్యదర్శి సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట రమణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యేసోబు, జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాలకు 60 టన్నులు యూరియా మంజూరు



సిద్దవటం- సూర్యవాస్తవం: సిద్దవటం మండలంలోని రైతుసేవా కేంద్రాలకు గురువారం 60 టన్నులు యూరియా మంజూరు అయినట్లు వ్యవసాయ అధికారి కే రమేశ్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. సిద్దవటం మండలానికి 60 టన్నులు యూరియా మంజూరవగా పొన్నవోలుకు 20, వంతాటిపల్లికి 20, సిద్దవటంకు 20 మెట్రిక్ టన్నులు రావడం జరిగింది. అవసరమున్న రైతులు వారి ఆధార్ కార్డు తీసుకుని రైతు సేవా కేంద్రంలో సంప్రదిస్తే వారికి యూరియా ఇవ్వడం జరుగు తుందని ఆయన తెలిపారు.

## చంటిబిడ్డలకు చలికోట్లు పంపిణీ



ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం: నందమూరి బాలకృష్ణ చలనచిత్ర రంగప్రవేశం చేసి 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా మన ప్రొద్దుటూరు పట్టణంలో పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని చంటిబిడ్డలకు చలికోట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె. వెంకట సుబ్బయ్య, కడప పార్లమెంటరీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.ఎస్.ఎస్.సుబ్బరాజు, కడప పార్లమెంటరీ మైనారిటి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబుబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

## అగస్త్యేశ్వరాలయంలో గోపూజ

ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం: పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా గోపూజ ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాములు, వేద పాఠశాల గురువు, వారి శిష్య బృందంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాతః కాలం నుండి స్వామివారికి



మహన్యాస పూర్వక రుద్రా భిషేకాలు, అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చనలు, ఉదయం ఆరు గంటలకు విశేషంగా గోపూజ, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, మృత్యుంజయ మహా హోమాలు ఘనంగా నిర్వహించారు. వందలాది మంది భక్తాదులు వచ్చి స్వామి అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# నేత్రదానంతో అంధుల జీవితాలలో వెలుగు..

ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం: ప్రతి మనిషి మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా అంధుల జీవితాలలో వెలుగును నింపవచ్చని డిప్యూటీ డిఎంహెచ్ఓ శివ ప్రసాద రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక జిన్నా రోడ్డు లోని ఉర్దూ మున్సిపల్ హైస్కూల్ లో కడప జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో నేత్ర దాన పక్షోత్సవాల సందర్భంగా ఆప్తాల్మిక్ అధికారి కెజే రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా 10 వ తరగతి విద్యార్థులు సుమారు 60 మందికి నేత్ర దానం అవగాహన గురించి బుధవారం లిఖిత పరీక్ష నిర్వహించి, ఈ సమావేశంలో మొదటి బహుమతి గా 36 మార్కులు కు గాను 25 మార్కులు వచ్చిన షేక్ మసూద్ కు స్టీల్ వాటర్ బాటిల్, రెండవ బహుమతి గా 36 మార్కులకు 24 మార్కులు వచ్చిన సి. ఫరీషా కు ఆకర్షణీయ మయిన మెటల్ వాటర్ బాటిల్, మూడో బహుమతి గా 36 మార్కులు కు గాను 23 మార్కులు వచ్చిన కె. హాజీరాకు సాసర్ తో 4 టీ కప్పు లు, అలాగే పాల్గొన్న వారు 60 మందికి ఓల్డ్ రెనాల్ట్స్ పెన్నులు డిప్యూటీ డిఎంహెచ్ఓ శివ ప్రసాద రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ శివ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ శరీరంలోని అన్ని అవయవాలు కంటే కన్ను చాలా ప్రదానం అని, అన్ని దానాల కంటే నేత్ర దానం చాలా గొప్పదని, కావున ప్రతి ఒక్కరూ మరణించిన 6 గంటల లోపు మన కంటి లోని నల్లగుడ్డు పొర ని దానం చేసి నట్లు అయితే పూర్తి అంధత్వం తో బాధపడే వారికి చూపు ప్రసాదించవచ్చని వివరించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పెద్ద యెత్తున అన్ని ప్రాంతాల్లో చేపట్టాలని రఘు రామిరెడ్డి కి సూచించారు. తదుపరి రఘురామ్ రెడ్డి మాట్లాడుతూ మరణం అనంతరం ఒకరు తమ కళ్లను మట్టి పాలు చేయకుండా నల్లగుడ్డు పొరలు దానము చేసినట్లు అయితే పూర్తి అంధత్వం బాధపడే ఇద్దరికి కంటి చూపు ప్రసాదించి పునరుజ్జీవులు గా మార్చవచ్చని తెలిపారు. మన దేశము లో సుమారు 12 లక్షల మంది పూర్తి చూపు లేని అందు లు, ఉన్నారని అలాగే, ప్రతి సంవత్సరం కూడా 30000 నుండి 40000 వరకు నల్ల గుడ్డు



అంధత్వంతో బారిన పడుతున్నారని వివరించారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం 50000 నల్లగుడ్డు పొరలు సేకరించాలని లక్ష్యంగా పెట్టు కొన్నప్పటికి 20,000 లకి మించి సేకరణ జరగడం లేదని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు కూడా నేత్ర దానం చేయడానికి ముందుకు రావాలని కోరుతూ ప్రతిజ్ఞ చేయించారు. వయస్సు, కుల, మత, ధనిక పేదలతో సంబంధం లేకుండా ముందుకు రావాలని కోరారు. అలాగే దృష్టి లోపము ఉన్న, బిపి, షుగర్, ఉన్న, ఆయాసం ఉబ్బసం ఉన్న వయసు తో సంబంధం లేకుండా నేత్ర దానం చేయవచ్చు, కానీ హెచ్ఐవి, ఎయిడ్స్, బ్లడ్ క్యాన్సర్ ఉన్నవారి నేత్రం లు పనికి రావు అన్నారు. నేత్ర దానం చేసే వారిని యెవరో కొందరు పని గట్టు కొని కన్ను తీసి వేయడం వలన లోట్ట పడుతుందని, మళ్లీ జన్మ లో కళ్లు వుండవని అపోహ కలిగిస్తూ ఉంటారని, అది పూర్తి అబద్ధమని, నేత్ర దానం అంటే మనిషి చనిపోయిన తరువాత 6 గంటల లోపల కన్ను గుడ్డు పయిన ఉన్న నల్లటి పొర మాత్రమే తీసుకొంటారని, ఇలా చేయడం వలన మనం ఈ జన్మ లో మరణించిన మన కళ్లు పూర్తిగా కను చూపు లేని వారి శరీరం నుండి ప్రపంచం ను చూస్తూ పునర్జన్మ పొందిన వారము అవుతారని వివరించారు. మరణించిన వెంటనే కను రప్పలు మూసివేసి తడి దూది తో గానీ, చల్లటి బట్టతో గాని కంటి ని పూర్తి గా కప్పి ఫ్రీజర్ లో గానీ, ఫ్యాన్ గాలి పడే తట్లు జాగ్రత తీసుకొని తల కింద దిండు ఉంచాలి, 6 గంటల లోపల మాత్రమే దానం ఇవ్వాలని కోరారు. నల్లగుడ్డు హీన తకు ముక్యమైన కారణాలు గాయాలు కావడము, పోషక ఆహార లోపము, అంటు వ్యాధులు సంభవించిన సమయా లలో, వంశ పారంపర్యం, రసాయనిక చర్యలు జరిగినప్పుడు, ఆపరేషన్ తరువాత వచ్చే ఇన్ఫెక్షన్ వలన చాల మందికి నల్లగుడ్డు అంధత్వం వస్తుందని కూడా తెలిపారు. అన్ని మాతా ల దేవుండ్లు మనతో కలిసి జీవిస్తున్న తోటి మనిషి కి సహాయం చేయమని చెప్పారు తప్పు వద్దు అని యెవరు పురాణాల లో చెప్పలేదు,అలాగే చాలా మంది మనుషులు ఒక పూట రుచి కరము అయిన బోజనము కోసం మన కళ్ల ముందు జీవించే జంతువులు కోసుకొని తింటూ ఉన్నాము,ఇలాంటి అప్పుడు మన మరణ అనంతరం మన నేత్రం లని పుట్టుక తో, అనుకోని ప్రమాదాలు సంభవించి చూపు కోల్పోయిన మన సోదర, సోదరి మనులు కు నేత్ర దానం చేస్తే ఎంత మంచిదో ప్రజలు గమనించాలన్నారు. అలాగే ఆరోగ్యంగా బ్రతికి ఉన్న మనము చేపల మాంసం తో పాటు మన కంటి చూపు బాగా ఉండాలని చేపల గుడ్లు బాగా తింటా ము. ఇన్ని చేసే మనం మరణించిన తరువాత చేసే నేత్ర దానం కు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అంగీ కార పత్రంను ఇవ్వాలని కోరుతూ రఘు రామిరెడ్డి తన అంగీకార పత్రాన్ని డాక్టర్ శివప్రసాద్ రెడ్డికి ఇచ్చారు. మన రాష్ట్రంలో నేత్ర నిధి కేంద్రాలు కర్నూలు, విజయవాడ, విశాఖపట్నంలలో ఉన్నవని, మన రాయలసీమలో అలాగే కార్నియా సేకరణ కేంద్రాలు, నంద్యాల, కర్నూలు, తిరుపతి, కడప, జిల్లాలోని పులివెందులలో ఉన్నట్లు తెలిపారు. నేత్ర దానం చేయాలంటే మనము బ్రతికి ఉన్నప్పుడే ఒక పత్రము లో సంతకము చేసి మన కుటుంబ సభ్యులకు తెలిప వలసి ఉంటుంది ఆ అంగీకార పత్రమును ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న డాక్టర్ కు గానీ, ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ కుగానీ, నేత్ర నిధి నిర్వాహణ అధికారులకు మనం ఇస్తే మంచిదని సూచించారు. మన మరణ అనంతరం మన బంధు మిత్రులు ఫోన్ చేయాల్సిన నంబర్లు 9966509364,709320453 అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఆప్తాల్మిక్ అధికారి తేజ, హెడ్ మాస్టర్, మరియు, హెల్త్ సూపర్ వైజర్ జయమ్మ, ఏఎన్ఎం దీప్తి, ఆశ రమాదేవి, ఇతర స్కూల్ సిబ్బంది, స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

# తెలుగు భాషోద్ధారకుడు గిడుగు రామమూర్తి

**- దేశ భాష లందు తెలుగు లెస్స**
**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**

వేంపల్లె - సూర్య వాస్తవం: వ్యావహారిక తెలుగు భాషోద్యమ పితామహుడు స్వర్గీయ గిడుగు రామమూర్తి పంతులు 161 వ జయంతి నీ తెలుగు భాషా దినంగా కాంగ్రెస్ నాయకులు వేంపల్లి లోగురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎన్ తులసి రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ గిడుగు రామమూర్తి పంతులు గారు తన జీవితమంతా తెలుగు భాషో ద్ధరణకు కృషి చేశారని, అందుకే ఆయన పుట్టిన రోజైన ఆగష్టు 29ని తెలుగుభాషా దినంగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. దాదాపు 2,500 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానం కలిగిన అతి ప్రాచీనమైన భాష తెలుగు భాష అన్నారు. తొలి తెలుగు శాసనం కడప జిల్లాలో ఎర్రగుంట్ల సమీపాన కలమల్ల గ్రామం లో లభించడం కడప జిల్లా కే గర్వకారణం అన్నారు. ఎక్కువమంది మాట్లాడే భాషల్లో తెలుగు ప్రపంచం లో 7వది,దేశం లో 4 వది



అన్నారు. తెలుగును ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని విదేశీయుడైన నికోలస్ కాంటీ కొనియాడారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు కీర్తించారు. సుందర తెలుంగు అని ప్రఖ్యాత తమిళ కవి సుబ్రమణ్య భారతి ప్రస్తుతించారు.అటువంటి మధురమైన తెలుగు భాషను గ్రాంధికం నుండి వ్యావహారిక భాష లోకి తెచ్చి గిడుగు రామమూర్తి అందరికీ అందుబాటులో కి తెచ్చారు. పాటశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ గత వైకాపా ప్రభుత్వం 2019 నవంబర్ 20 వ తేదీన జీవో 85 జారీ చేయడం చారిత్రిక తప్పిదమని దీని వలన మన మాతృ భాష అయిన తెలుగు భాష మృత భాష అవుతుంద న్నారు. తెలుగు భాష తెలుగు జాతి వారసత్వపు ఆస్తి.దీనిని పరి రక్షించి ,మరిన్ని మెరుగులు దిద్ది భావి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరి మీద వుందనీ తెలుగు భాషా దినం సందర్భం గా గత వైకాపా ప్రభుత్వం జారీ చేసిన జీవో 85ను చంద్రబాబు ప్రభుత్వం రద్దు చేసి రాష్ట్రంలో ప్రాథమిక విద్యను మాతృ భాష అయిన తెలుగు మాధ్యమంలో కొనసాగించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, బాబు, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, బాలం సుబ్బ రాయుడు, వేమా రాజా, వినయ్, వేమయ్య, మదార్, నాగరాజు, రవి, వెంకటేశు, మహబూబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## మాతృభాషలో ప్రావీణ్యం పొందినవారు
# పరభాషలను సులభంగా నేర్చుకోగలరు

ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం: మాతృభాషలో ప్రావీణ్యం పొందినవాడు పరభాషలను సులభంగా నేర్చుకోగలరని రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాష్ట్ర స్థాయి పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత రచయిత సమాజ సేవకులు, పాఠశాల ఉపాధ్యాయులు గజ్జల వెంకటేశ్వర రెడ్డి విశ్రాంత ఉద్యోగులు కైపా కృష్ణమూర్తి తెలిపారు. గురువారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ మీనాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వ్యవహారిక భాష పితామహులు గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూల మాల సమర్పించి పుష్పాభిషేకంతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు వ్యవహారిక భాషను వెలుగులోకి తెచ్చిన మార్గదర్శినియులని వీరి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటామని, ప్రపంచంలో మరి ఏ భాషకు లేని గుండ్రని లిపి స్వచ్ఛమైన ఉచ్చారణ వీనుల విందొనరించే తేనె లొలుకు తేటతెనుగు పద సంపద పద్యము గద్యము వచనము కవిత కథానిక హరికథ బుర్రకథ ఒగ్గు కథ ద్విపద వంటి విభిన్న ప్రక్రియలను కలిగిన ఏకైక భాష తెలుగు భాష అటువంటి తెలుగు భాష మాతృ భాషగా జన్మించిన మనమందరం పుణ్య జీవులం, ధన్య జీవులం మాతృభాషలో ప్రావీణ్యం పొందినవాడు పరభాషలను సులభంగా ఆకలింపు చేసుకోగలరని కావున ప్రతి ఒక్కరూ ప్రాథమిక విద్యను మాతృభాషలోనే చదవాలని మాతృభాషను సంపూర్ణంగా అవగాహన చేసుకున్న వారు అన్యభాషలను సులభంగా నేర్చుకోగలరని వివరించారు. ప్రతి ఒక్కరూ



మాతృభాషను విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. పాఠశాల పూర్వ విద్యార్థిని గిడ్డంగి షాహిదా బేగం తెలుగు భాష పైన గజ్జల వెంకటేశ్వర రెడ్డి రచించిన పాటను అద్భుతంగా పాడి అందరి చేత అభినందనలు పొందింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ మర్రిబోయిన మౌనిక ,విశ్రాంత ఉద్యోగులు కైప కృష్ణమూర్తి, అంగన్వాడీ సిబ్బంది రాజేశ్వరి, వనజ, సవితి లక్ష్మి, గిడ్డంగి మోదిన్ బి, వంట ఏజెన్సీ నిర్వాహకురాలు జుబేదాబేగం, పాఠశాల ఆయా హుస్సేనమ్మ, దివ్యాంగుడు ముక్తియార్, హుస్సేన్ భాష, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

## - ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్‌రావు



**చిత్తూరు, సూర్య వాస్తవం:** విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లో కూడా రాణించాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద్ రావు పేర్కొన్నారు. గురువారం ఉదయం జిల్లా క్రీడ మైదానం నందు జిల్లా క్రీడధికారి బాలాజీ, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, రాష్ట్ర వాలీబాల్ వైస్ చైర్మన్ జయప్రకాష్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డిలతో కలసి స్థానిక జిల్లా క్రీడా సాధికారత సంస్థ ఆధ్వర్యంలో జాతీయ క్రీడ దినోత్సవంలో బాగంగా హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో యం. పి. ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బాల బాలికలు చదువుతో పాటుగా క్రీడల్లో కూడా రాణించాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు చదువుల్లో బాగా రాణించాలంటే ముందు బాడీ బాగా ఫిట్నెస్ గా ఉండాలి, ఫిట్నెస్ గా ఉండాలంటే క్రీడలలో పాల్గొన్నారు. భారత హాకీ మాజీ ఆటగాడు మేజర్ ధ్యాన్ చంద్ హాకీ ఆట లో ప్రపంచంలోనే అత్యుత్తమ ఆటగాడిగా గౌరవించబడ్డాడని తెలిపారు. మూడు ఒలింపిక్ క్రీడలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాడు మరియు 1928 ఆమ్‌స్టర్‌డామ్, 1932 లాస్ యాంగిల్స్, 1936 బెర్లిన్‌లో జరిగిన గోల్డ్ విన్నింగ్ ఇండియన్ టీమ్‌లో ముఖ్య మైన ఆటగాడు గా ఉన్నారు. 1932 లాస్ ఏంజిల్స్ 24-1 (వరల్డ్ రికార్డ్) మొత్తం 3 ఒలింపిక్ టోర్నమెంట్‌లు ధ్యాన్ చంద్ 12 మ్యాచ్‌ల్లో 33 గోల్స్ చేశాడు. 1928- ఆమ్‌స్టర్‌డామ్ ఒలింపిక్స్-5 మ్యాచ్‌ల్లో 14 గోల్స్ సాధించడం జరిగిందని, అందుకుగాను భారత ప్రభుత్వం ధ్యాన్ చంద్ కు పద్మభూషణ్ అవార్డును ప్రదానం చేసింది, ఇది భారతదేశపు మూడవ అత్యున్నత పౌర పురస్కారమని తెలిపారు. ధ్యాన్ చంద్ 1905 ఆగస్టు 29న అలహాబాద్ లో జన్మించారు. పదహారేళ్ల వయసులో ఆర్మీలో చేరాడు. ధ్యాన్ చంద్ 22 సంవత్సరాల (1926-1948) కెరీర్‌లో ప్రపంచంలోని ఇతర హాకీ ఆటగాళ్ల కంటే (1000) వెయ్యికి పైగా గోల్స్ చేశాడని తెలిపారు. 1979 డిసెంబర్ 3న ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో మరణించారు. ఒక సంవత్సరం తరువాత, భారత ప్రభుత్వం అతని గౌరవార్థం పోస్టల్ స్టాంపును విడుదల చేసింది. కేంద్ర మరియు రాష్ట్ర క్రీడా సంస్థల ద్వారా జిల్లాకు అవసరమైనక్రిడా కొచ్చుల ను తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిత్తూరు జిల్లాకు సంబంధించిన కీడాకారులు వివిధ పోటీల్లో పాల్గొని, జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. జిల్లాలో క్రీడలకు అవసరమైన సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ క్రీడల్లో గెలుపొందిన బాల బాలికలకు మరియు క్రీడల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలలకు జ్ఞాపికను మెడల్స్ ను విద్యార్థులకు ఉపాధ్యాయులకు అందజేశారు. అనంతరం జిల్లా క్రీడా మైదానం నుండి కలెక్టర్ బంగ్లా, గాంధీ సర్కిల్ వరకు నిర్వహించే ర్యాలీని ఎంపీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి భారత హాకీ మాజీ ఆటగాడు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో క్రీడాకారులు పీ ఈ టీలు, పీడీలు, వివిధ పాఠశాలల బాల బాలికలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారుపాళ్యం సీఐగా శ్రీనివాసులు



**బంగారుపాళ్యం-సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా కే.శ్రీనివాసులు గురువారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. తాను గతంలో కల్లూరు సిఐగా పనిచేసినట్లు తెలిపారు. మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన గంజాయి మద్యం లాంటి వ్యాపారాలు జరిగినట్లు తెలిసిన తమ దృష్టికి తీసుకురావాలని, విషయం తెలిపిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని మీడియా ముందు తెలిపారు. శాంతి భద్రతల విషయంలో ప్రజలందరూ తమకు సహకరించాలని సిఐ కె. శ్రీనివాసులు తెలిపారు. త్వరలో ట్రాఫిక్ నియంత్రణపై చర్యలు తీసుకుంటామని సిఐ వెల్లడించారు.

# 31వ తేదీనే సామాజిక పెన్షన్ల పంపిణీ

## - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు-సూర్య వాస్తవం:** ఎన్టీఆర్ భరోసా కింద ప్రభుత్వం అందించే సెప్టెంబర్ నెల ఫించన్ లను ఈ నెల 31(శనివారం) నే పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి నెలా 1వ తేదీన " పేదల సేవలో " కార్యక్రమం క్రింద పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం కావడంతోఈనెల 31వ తేదీనే పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. సామాజిక పెన్షన్లు ఆగస్టు 31వ తేదీన అందకపోతే సెప్టెంబర్ 2వ తేదీన (సోమవారం) అందించేందుకు ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



**బంగారుపాలెం-సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం లోని ఉషోదయ పాఠశాల ప్రాంగణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు గురువారం ఎంతో ఘనంగా జరిగాయి. పాఠశాల ఏజీఎం సురేష్ ఆరై చక్రధర్ ప్రధానోపాధ్యాయులు ప్రతిమ అధ్యక్షతన వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం అంతా పండుగ వాతావరణం లో కలకలలాడింది. మామిడి తోరణాలు రంగురంగుల ముగ్గులతో ప్రాంగణమంతా తెలుగుదనంతో ఉట్టి పడింది. స్కూల్ పిల్లలు సాంప్రదాయ వేషధారణలో చూడ ముచ్చటగా కనిపించారు.తెలుగు భాష దినోత్సవం గురించి ఉపాధ్యాయులు పిల్లలకు చక్కగా వివరించారు. పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు కవులు కవిత్రల వేషధారణలతో పాఠశాల ఆవరణలో తెలుగుదనంతో నిండిపోయింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విచారణ



**శాంతిపురం-సూర్య వాస్తవం:** శాంతిపురం మండల పరిధిలోని కడపల్లి వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో మద్యపానం సేవించిన వ్యాయామ ఉపాధ్యాయుడు మురళి ని జిల్లా అధికారులు గురువారం విధుల నుంచి తొలగించారు. ఈ విషయంపై డి సి ఓ టి పద్మజ, డిడి రాజ్యలక్ష్మిలు గురువారం గురుకుల పాఠశాలకు వెళ్లి విచారణ చేపట్టారు. ఈ ఘటనపై ఆ పాఠశాల విద్యార్థులను విచారించగా వారు వాస్తవాలు డిసిఒ కు వివరించినట్లు సమాచారం. గురుకుల పాఠశాల విచారణ అధికారుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శాంతిపురం మండలం కడపల్లి వద్ద ఉన్న బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఔట్సోర్సింగ్ వ్యాయామ ఉపాధ్యాయుని పనిచేస్తున్న మురళితో పాటు అదే పాఠశాలలో సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్న ఇద్దరితో కలిసి దాదాపు రెండు నెలల క్రితం ఇలా పాఠశాలలోనే మద్యం సేవించినట్లు విచారణ అధికారులు గుర్తించారు. దీనిపై బుధవారం సామాజిక మాధ్యమాలలో పెద్ద ఎత్తున ప్రచారం జరగడంతో డి సి ఓ పద్మజ ఎస్సీ కార్పొరేషన్ ఈడి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్లు విచారణ చేపట్టారు. దీనికి సంబంధించిన పూర్తి నివేదికను ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు చిత్తూరు జిల్లా కలెక్టర్ కు అందించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు ఇద్దరు సెక్యూరిటీ గార్డులను మద్యం సేవించిన వ్యాయామ ఉపాధ్యాయుడు మురళి లను విధుల నుండి తొలగించినట్లు సమాచారం. అలాగే ఇకమీదట పాఠశాలలో సక్రమంగా విధులు నిర్వహించకపోతే ఎలాంటి వారి మీదైనా కఠిన చర్యలు ఉంటాయని డిసిఓ టి.పద్మజ స్పష్టం చేశారు. ఈ విషయం పై ఎంఎస్ పి జిల్లా నాయకుడు దేవరాజు మాదిగ కుప్పం లో జిల్లా కలెక్టర్ ను కలిసి గురుకుల పాఠశాలలో మద్యపానం సేవించిన సంఘటన వివరాలు తెలియజేశారు. ఈ విషయం మీద విచారణ కమిటీ నివేదిక రాగానే బాధ్యుల పై చర్యలు తీసుకుంటామని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కుప్పం నియోజకవర్గంలో ఉన్న వసతి గృహాలు మీద ప్రత్యేక టాస్కోర్స్ కమిటీని నియమిస్తామని ఇకమీదట తప్పు చేసిన వారు ఎలాంటి వారైనా ఖచ్చితంగా శిక్షిస్తానని కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌లు హెచ్చరించారు.

# వైభవంగా తెలుగు భాషా దినోత్సవం





**కుప్పం-సూర్య వాస్తవం:** ఆధునిక కవి తెలుగు సరళ భాషా వ్యాప్తికి కృషిచేసిన తెలుగు భాషావేత్త చిచ్చరపిడుగు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఆ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ జింకా లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాచీన భాషకు ఆధునిక భాషకు తేడాలను వివరించారు. నేటి విద్యార్థి లోకం విద్యను సరళ భాషలో అభ్యసించడానికి కృషి చేసిన గిడుగు వారిని కీర్తిస్తూ స్మరించుకోవాలని అన్నారు. వైస్ ప్రిన్సిపల్ వి. నారాయణమూర్తి మాట్లాడుతూ ప్రపంచ భాషల్లో తెలుగు భాష గొప్పతనాన్ని భారతదేశంలో తెలుగుకు గల స్థానాన్ని గుర్తు చేస్తూ తెలుగు భాషా వ్యాప్తికి విద్యార్థులు చేయవలసిన తమ వంతు బాధ్యతను గుర్తు చేశారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఏ చంద్రబాబు మాట్లాడుతూ నాటి గ్రాంథిక వాదుల మధ్య చిక్కుకున్న గిడుగు రామమూర్తి భయపడకుండా బ్రిటిష్ కాలంలో తెలుగు వ్యాప్తికి విశేష కృషి చేసి మన్ననలను పొందిన ఉద్దండ పండితుడన్నారు. డిగ్రీ కళాశాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కుప్పం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ మాతృభాష ద్వారా ప్రపంచ భాషలను అధ్యయనం చేయడానికి దేశ విదేశాలలో ఉద్యోగాలు పొందడానికి మాతృభాషే మూలమని గుర్తు చేశారు. నేటి విద్యార్థులు పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే దిశగా అడుగులు వేయడానికి ప్రపంచ దేశాలన్నిటిలోనూ మన తెలుగు వారే అత్యధిక ఉద్యోగాల్లో ఉండడానికి కారణం తమ మాతృభాషలో నైపుణ్యాలు సాధించడమేనన్నారు. అత్యధిక భాగం తెలుగువారే పోటీ పరీక్షలలో విజయం సాధించడం జరిగుతోందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పద్యపఠన పోటీలు, వ్యాసరచన పోటీలు, సంప్రదాయ వస్త్రధారణ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు డాక్టర్ జీ. నాగరాజు, డి ఈశ్వరాచారి, డాక్టర్ సి. రాజ్యలక్ష్మి, డాక్టర్ గురు ప్రసాద్ తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఉదారత



**చిత్తూరు-సూర్యా వాస్తవం:** చిత్తూరు నగరంలోని ఎస్టేట్లో ఉన్న బాలికల గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు తన వంతు కృషి చేస్తానని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు హామీ ఇచ్చి తన ఉదారతను చాటుకున్నారు. గురుకుల పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన బాస్కెట్ బాల్ స్టేడియం పరిశీలించి కొంతసేపు పిల్లలతో సరదాగా బాస్కెట్ బాల్ ఆడారు. ఈ సందర్భంగా పాఠశాల లోని మౌలిక వసతులపై ఎంపీ ఆరా తీశారు. దీంతో అధ్యాపక బృందం పాఠశాలలో కాంపౌండ్ వాల్ తోపాటు టాయిలెట్లు తదితర మౌలిక వసతులు కల్పించాలని ఎంపీ కి విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన ఎంపీ ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు తయారుచేసి తనకు పంపాలని ప్రతిపాదన అందిన వెంటనే నిధులు సమకూరుస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాస్కెట్బాల్ అసోసియేషన్ ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.



## కుప్పం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



**కుప్పం-సూర్య వాస్తవం:** సుమారు ఆరు నెలలుగా వాయిదా పడుతూ వచ్చిన కుప్పం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం గురువారం కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ హాజరయ్యారు, మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు సమక్షంలో 25 మంది మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు హాజరయ్యారు,కుప్పం మున్సిపల్ కమిషనర్ తయారుచేసిన 61 అంశాలతో కూడిన అభివృద్ధి పనుల అజెండాను కౌన్సిల్ సమావేశంలో పెట్టారు. ఈ అజెండాలోని అంశాలకు కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ డి సుధీర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి తామందరం స్వతహాగా మద్దతు తెలుపుతామని చెప్పారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు మునస్వామి, ఎస్ డి హాఫీజ్, కౌన్సిలర్‌లు కుప్పం మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలు అరెస్టు



**చిత్తూరు-సూర్య వాస్తవం:** రూ.8 లక్షల 50 వేలు బంగారు, వెండి ఆభరణాల దొంగతనానికి పాల్పడిన ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి సాయినాథ్ తెలిపారు. గురువారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల ఆగస్టు 15వ తేదీన కట్టమంచికి చెందిన మునికృష్ణ అనే వ్యక్తి యొక్క ఇంటి తాళాలు పగలగొట్టి రూ.8 లక్షల 50 వేలు విలువ చేసే 140 గ్రాముల బంగారు, 350 గ్రాముల వెండి ఆభరణాలను, నగదును దొంగ తనానికి పాల్పడినట్లు బాధ్యతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. ఎస్సై లక్ష్మీకాంత్ బృందం కలిసి ఉత్తరప్రదేశ్ ఢిల్లీలో నసీం సాబి (25) జంషీర్ పఠాన్ (35) అన్న ఇద్దరు అంతరాష్ట్ర దొంగలను అరెస్టు చేశామన్నారు. ఈ కేసు కు సంబంధించి మరో ముద్దాయి పరారీలో ఉన్నారని త్వరలో అతన్ని అరెస్టు చేస్తామన్నారు. సమావేశంలో సీఐ జయరామయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారులందరికి మార్గదర్శకుడు
## హాకీ క్రీడా మాంత్రికుడు ధ్యాన్ చంద్



**ప్రొద్దుటూరు(సూర్య వాస్తవం):** క్రీడాకారులందరికి మార్గదర్శకుడు హాకీ క్రీడా మాంత్రికుడు ధ్యాన్ చంద్ అని క్రీడాదినోత్సవం కార్యక్రమాధికారి డాక్టర్ పి. భాస్కర్ తెలిపారు. గురువారం మండలంలోని లింగాపురం వద్ద గల రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లో గురువారం ప్రముఖ హాకీ క్రీడాకారుడు, మూడు సార్లు ఒలింపిక్స్ లో భారత దేశానికి బంగారు పతకాలు వచ్చేలా ఆడిన మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రవిశంకర్ మరియు అధ్యాపకులు, వ్యాయామ విద్యార్థులు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ రవి శంకర్ మాట్లాడుతూ ఒలింపిక్స్ నందు హాకీలో భారత దేశం 8 సార్లు బంగారు పతకం సాధించుటలో ధ్యాన్ చంద్ కృషి ఎంతో ఉందని అన్నారు. తర్వాత క్రీడాదినోత్సవం కార్యక్రమాధికారి డాక్టర్ పి. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులందరికి మార్గదర్శకుడు హాకీ క్రీడా మాంత్రికుడు ధ్యాన్ చంద్ అని అన్నారు. ఆ తర్వాత ధ్యాన్ చంద్ టీం, రూప్ సింగ్ టీం మధ్య హాకీ పోటీని నిర్వహించారు. ఇందులో 3-1 గోల్స్ తో ధ్యాన్ చంద్ టీం గెలిచింది. ధ్యాన్ చంద్ టీంకు కెప్టెన్ గా హరిబాబు వ్యవహరించగా, రూప్ సింగ్ టీంకు కెప్టెన్ గా భూషణ్ వ్యవహారించారు. హాకీ ఆటగాళ్లను అభినందించారు.

## మదనపల్లె అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి



**మదనపల్లె క్రైమ్-సూర్య వాస్తవం :** మదనపల్లె నియోజకవర్గం అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా విజ్ఞప్తి చేశారు. గురువారం అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం రూపొందించిన ప్రణాళికను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లి అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించామన్నారు.ముఖ్యంగా పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం, ఔటర్ రింగ్ రోడ్డు విస్తరణ, కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పన తదితర సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నామని సీఎంకు వెల్లడించామన్నారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి త్వరలో మదనపల్లి నియోజకవర్గంలో పర్యటిస్తానని, పేదలకు 1000 కాలనీ ఇండ్లును మంజూరు చేయడంతోపాటు తగినన్ని నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. మదనపల్లి అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇవ్వడంపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.

## మదనపల్లి రెవెన్యూ భూ బాధితులకు న్యాయం చేయాలి

**మదనపల్లె క్రైమ్-సూర్య వాస్తవం:** మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఫైళ్ల దగ్ధం ఘటనపైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి నేతృత్వంలో రెవెన్యూ మంత్రిని సిపిఐ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా గురువారం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, నియోజకవర్గం నాయకులు మురళి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో మదనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో పేదల భూములు, ప్రభుత్వ భూములు,22 - ఏలో జరిగిన అరాచకాలపైన సమగ్ర విచారణ జరిపించాలని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ని కలిశామని,మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సంఘటనపైన ఇంతవరకు ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదని,అదేవిధంగా పేదల భూములు బలవంతంగా లాక్కున్నారని,ప్రభుత్వ భూములు చుక్కల భూములు,ధర్మాదాయ,దేవాదాయ,చెరువు,వాగు వంకపోరంబోకులు ఇనాం భూములను ఫ్రీ హోల్డ్ చేయించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు.కొంతమంది నాయకులు రెవెన్యూ అధికారులతో ములాఖాత్ అయి,డికేటి భూములు ఇవ్వని పేదలను బెదిరించడం,వాళ్ళ భూ రికార్డులు ఆన్లైన్లో డిజిటల్ సంతకాలను పెండింగ్లో పెట్టి ఈ భూములు మీవి కావని బెదిరిస్తున్నారని,ఈ నేపథ్యంలోనే మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో 22- ఏ ఫైలల్లో జరిగిన అవకతవకల వల్ల రెవిన్యూ అధికారులు,భూకబ్జాదారులు,రాజకీయ అండదండలతో ప్రభుత్వ రికార్డులు తగలబెట్టారన్నారు.గత ప్రభుత్వంలో తమ సమస్యలు చెప్పుకోవడానికే భయపడ్డ పేద రైతులు మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సంఘటన అనంతరం రాష్ట్ర రెవెన్యూ ప్రధాన కార్యదర్శి సిషోడియా కి 680 మంది ఒక్కరోజులోనే వారి సమస్యను అర్జీరూపంలో అందించారన్నారు.పేదల నుండి లాక్కున్న భూములను ఫ్రీ హోల్డ్ చేసి రిజిస్ట్రేషన్,కన్వర్షన్ చేసిన వాటిని రద్దు చేయాలని మంత్రి ని కోరామని,మంత్రి అనగాని సత్యప్రసాద్ వీటిపై సానుకూలంగా స్పందించారని, 22- ఏలో జరిగిన అవకతవకలపైన సమగ్రవిచారణ జరిపిస్తామని,భూములు కోల్పోయిన పేద రైతులు అందరికీ న్యాయం చేస్తామని, మదనపల్లి సంఘటనపైన ప్రత్యేక అధికారులను నియమిస్తామన్నారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకత్వం మరియు సిపిఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి కే.మురళి పాల్గొన్నారు.

## 31న సీఎం చంద్రబాబు
## కర్నూలు జిల్లాకు రాక



**పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):** ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఖరారైంది. ఈనెల 31న కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. పత్తికొండ మండలం పుచ్చకాయలమడ గ్రామంలో జరిగే పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత భాష, జాయింట్ కలెక్టర్ భవ్య, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ.శ్యామ్ బాబు, ఎస్పీ బిందు మాధవ్, ఆర్డీవో రామలక్ష్మి, డిఎస్పి వెంకట నాయుడు ,సిఐ జయన్న, తుగ్గలి నాగేంద్ర ,సాంబశివరెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్టీఆర్ భరోసా కింద ప్రభుత్వం అందించే సెప్టెంబరు నెల పింఛన్లను ఈ నెల 31నే లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు.

## చిన్నపరెడ్డి పెద్దఖర్మలో శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి-సూర్య వాస్తవం:** లక్కిరెడ్డిపల్లి మండలం బి. ఎర్రగుడి గ్రామం కాపుపల్లె లో గురువారం జరిగిన విశ్రాంత వ్యవసాయ విస్తారణాధికారి నెరసుపల్లె చిన్నపరెడ్డి పెద్దఖర్మ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి లు పాల్గొన్నారు.చిన్నపరెడ్డి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు.వ్యవసాయ విస్తారణాధికారిగా రైతులకుమంచి సేవలు అందించారని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రామాపురం మాజీ ఎంపిపి గడికోట ప్రభాకర్ రెడ్డి, ఉప మండల అధ్యక్షులు సమరసింహారెడ్డి, వైఎస్ఆర్ సిపి నాయకులు శంకర్ రెడ్డి,గోపాల్ రెడ్డి, మల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యువత మనోభావాలు దెబ్బతినేలా ఏకపక్ష నిర్ణయం



**పత్తికొండ (సూర్య వాస్తవం):** పత్తికొండ గణేష్ ఉత్సవ కమిటీ తో ఏ చర్చా జరపకుండా ఇలా ఏకపక్ష నిర్ణయం అధికారులు ఎలా తీసుకుంటారనీ పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి క్రాంతి నాయుడు అన్నారు. ప్రజలకోసం అధికారులా లేక అధికారుల కోసం ప్రజలు ఉన్నారా.. అని ఆయన ప్రశ్నించారు.ఇంతకుముందు జనాభా ప్రకారం 3 రోజులు ఇచ్చేవారనీ ఇపుడు పత్తికొండ రెవెన్యూ డివిజన్ అయిందనీ మనకు ఒక ఆర్డిఓ, డి.ఎస్.పి స్థాయి అధికారులు ఉన్నా వినాయక ఉత్సవాలు ఐదు రోజులు జరుపుటకు అనుమతి ఎందుకు ఇవ్వకుండా ఇలా కాలయాపన చేస్తున్నారనీ దీనిపై ప్రజలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువత మనోభావాలు దెబ్బతినేలా ఉన్న ఈ అంశం మీద అధికారులు మరోసారి దృష్టి పెట్టాలి అని పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ తరుపున ఆయన కోరారు. లేనిపక్షంలో యువత నిర్ణయం పైన తదుపరి కార్యాచరణ చేపడతామని క్రాంతి నాయుడు తెలిపారు.

## కారు ఢీకొని గాయపడ్డ నేతన్న మృతి



**మదనపల్లె క్రైమ్-సూర్య వాస్తవం:** పోలీస్ స్టిక్కర్ కాకిగిన కారు బైకును ఢీకొని తీవ్రంగా గాయపడిన చేనేత కార్మికుడి గురువారం మృతి చెందాడు. మదనపల్లె మండలంలో ఈ నెల22 గురువారం సాయంత్రం జరిగిన ఘటనపై తాలూకా సిఐ కళా వెంకటరమణ తెలిపిన వివరాలు.. కురబలకోట మండలం, వనమరెడ్డిగారిపల్లి పంచాయతీ, పెద్దపల్లి కు చెందిన చేనేత కార్మికుడు సి రాఘవరెడ్డి (58) సొంత పనిమీద ద్విచక్ర వాహనంలో మదనపల్లి మండలం లోని సిటిఎం రైల్వే స్టేషన్ వద్ద ఉన్న పాతూరుకు వెళ్ళాడు. అక్కడ పని ముగించుకుని తిరిగి ఇంటికి వచ్చేందుకు రైల్వే గేటు వద్దకు రాగానే పోలీస్ స్టిక్కర్ కలిగిన కారు వేగంగా వచ్చి చేనేత కార్మికుడిని బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు తీవ్రంగా గాయపడిన బాధితున్ని స్థానికులు 108లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి, మెరుగైన వైద్యం అందించారు. నేతన్న ఆరోగ్యం మరింత విషమించడంతో డాక్టర్ల సలహా మేరకు కుటుంబీకులు అతన్ని తిరుపతి రుయాకు తరలించారు. రుయాలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతుని కుటుంబీకుల ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )